RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 87 పేజీలు: 08 గురువారం 11 సెప్టెంబర్ 2025



# కిషన్ రెడ్డికి రాజాసింగ్ సవాల్

ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాజాసింగ్ సవాల్ విసిరారు.నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయను. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే.. నేనూ చేస్తాను. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే ఇద్దరం కలిసి ఇండిపెండెంట్లుగా ఎన్నికలకు వెళ్దాం. అప్పుడు ఎవరు గెలుస్తారో తెలుస్తుంది. కిషన్ రెడ్డి వల్లే రాష్ట్రంలో బీజేపీ నాశనమైంది. ప్రస్తుత అధ్యక్షుడు రామచందర్ రావు రబ్బర్ స్టాంప్‌గా మారారని రాజాసింగ్ ఆరోపించారు.గత మూడు ఎన్నికల్లోనూ నన్ను గోషామహల్ ప్రజలే నన్ను గెలిపించారు. బీజేపీ నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని సర్వనాశనం చేస్తున్నదెవరో మరోసారి చెప్తాను



## సాదాబైనామాల క్రమబద్ధీరణకు

# నోటిఫికేషన్ జారీ

ప్రజా గొంతుక డెస్క్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో సుమారు 9 లక్షల మంది రైతులకు ఊరట లభించనుంది.భూభారతి చట్టం ప్రకారం క్రమబద్ధీకర ణకు రెవెన్యూశాఖ చర్యలు ప్రారంభించింది. 2020 ఆర్వోఆర్ చట్టంలో క్రమబద్ధీకరణకు సెక్షన్లు లేకపోవడంతో అప్పట్లో ఈ ప్రక్రియను న్యాయ స్థానం నిలిపివేసింది. దీంతో సాదాబైనామాల క్రమబద్దీకరణ ప్రక్రియను చేపడతామంటూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలుమార్లు ప్రకటించారు. న్యాయస్థానంలో ఉన్న వివాద పరిష్కారానికి వారు పలు చర్యలు చేపట్టారు. దీంతో తాజాగా హైకోర్టు సాదాబైనామా రైతులకు 13-బీ ప్రొసీడింగ్స్ జారీ చేయడానికి అనుమతినిచ్చింది

# మన రాజ్యాంగాన్ని చూస్తే గర్వంగా ఉంది



ప్రజా గొంతుక డెస్క్ బిల్లులను గవర్నర్లు ఆమోదించడం, ఇందుకు కాలపరిమితి విధింపునకు సంబంధించిన అంశంపై బుధవారం విచారణ జరుగుతుండగా ఆయన నేపాల్‌లో అందోళలను ప్రస్తావించారు. "పొరుగుదేశాల్లో పరిస్థితులను చూడండి. నేపాల్‌లో ఏం జరుగుతుందో గమనించండి. వాటిని చూస్తుంటే మన రాజ్యాంగం గొప్పతనం అర్థం అవుతుంది. రాజ్యాంగం పట్ల గర్వంగా ఉంది" అని వ్యాఖ్యానించారు.

# ఆశలు, ఆకాంక్షలకు చిహ్నాలుగా జైళ్లు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని జైళ్లు నిరాశకు కేంద్రాలుగా కాకుండా ఆశలు, ఆకాంక్షలకు చిహ్నాలుగా మారాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా, వాటిని మానవత్వంతో కూడిన సంస్కరణలకు వేదికలుగా తీర్చి దిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఖైదీలలో మార్పు తీసుకొచ్చేందుకు తెలంగాణ జైళ్ల శాఖ చేపట్టిన కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచాయని కొనియాడారు.





# 15న 'వాహనమిత్ర'

ప్రజా గొంతుక డెస్క్ వచ్చే నెల 15వ తేదీన వాహనమిత్ర పథకాన్ని ప్రారంభించనున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఈ పథకం కింద ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం లక్ష్యంగా కూటమిలోని మూడు పార్టీలూ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

## రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన

# కల్వకుంట్ల కుటుంబం

ప్రజా గొంతుక డెస్క్ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ, ఉపాధి శిక్షణ, కర్మాగార, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.సిరిసిల్లలో ఒకప్పుడు ఇసుక మాఫియా ఉండేదని, ఆ మాఫియాతోనే దళితులు చనిపోయారని, మరికొందరిపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని, మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తోందన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం11 సెప్టెంబర్ 2025

## బిసి, రిజర్వేషనుకై రాజ్యాంగ సవరణ చేయలి అని నిరసన దీక్ష



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం బుధవారం బీసీ రిజర్వేషన్లకై రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గాంధీ పార్క్ లో నిరసన దీక్ష ను గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నెన్నెల నరసయ్య ప్రారంభించినారు అనంతరం వారు మాట్లాడుతూ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని గత 40 సంవత్సరాల నుండి ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో ఉద్యమాలకు తలొగ్గిన అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో 1996, 2008, 2010,బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేశాయి 2014 తర్వాత రెండు రాష్ట్రాలు విడిపోయిన కూడా అటు ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణ రెండు రాష్ట్రాలు వీటిపై తీర్మానాలు చేసినాయి జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభలలో 14 శాతం ప్రాతిరిధ్యం లేదు అలాగే ఉద్యోగంలో కేంద్రంలో 15% మాత్రమే రాష్ట్రంలో స్థానిక సంస్థలలో 22 శాతం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో 9% మాత్రమే రాష్ట్ర జనాభాలో 56% బీసీలు ఉంటే రాష్ట్ర రాజకీయాల్లో బీసీలకు 11 శాతం మాత్రమే రాజ్యాంగంలో ఎక్కడ 50% రిజర్వేషన్లు దాటద్దని అనలేదు సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపిస్తూ కేంద్ర ప్రభుత్వము భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 సవరించి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని అడుగుతుంటే కుంటి షాకులు చెబుతున్న ప్రభుత్వాలు ప్రభుత్వ వైఖరిని బి సి సమాజం ముందు ఎండ కడతాము ఇప్పటికైనా బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటాకై రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు పంచాయితీ నుండి పార్లమెంట్ వరకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజిల్లీ వెంకన్న, శాఖ పూరి భీమ్సేన్, చలిమెల అంజన్న, లంక సతీష్, కీర్తి రవి, కామ రాజకుమార్, గక్కల సంతోష్, రాచమల్ల రాజేశ్వరి, చంద్రగిరి చంద్రమౌళి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా పెద్దతూప్రలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు

భూమికోసం%ొ% భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనితకు ప్రజానివాళి శంషాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక) తెలంగాణ చరిత్రలో రైతాంగ పోరాటానికి చిహ్నంగా నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు శంషాబాద్ మండలం పెద్దతూప్ర గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల ఎంపిపి దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఎంపిపి జయమ్మ మాట్లాడుతూ "భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తి. ఆమె ధైర్యసాహసాలు లేకపోతే సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యం కాలేవు" అని పేర్కొన్నారు.సీనియర్ నాయకుడు బి లక్ష్మయ్య మాట్లాడుతూ"ఐలమ్మ నిజమైన తెలంగాణ కూతురు. ఆమె పోరాటం బలహీన వర్గాలకు తలదించుకోకుండా హక్కుల కోసం నిలబడే ధైర్యం ఇచ్చింది" అని అన్నారు.మరో సీనియర్ నాయకుడు డి నరసింహ మాట్లాడుతూ %-% "ఇలాంటి వర్ధంతి కార్యక్రమాలు యువతలో పోరాట స్ఫూర్తిని నింపుతాయి. ఐలమ్మ ఆత్మవిశ్వాసం తరతరాలకు మార్గదర్శకం" అని తెలిపారు.కార్యక్రమంలో డి రాజు, డి అంజయ్య, డి గౌతమ్, డి నరేష్, డి శేఖర్, డి కుమార్, ఎన్ చెన్నకేశవ్, ఎన్ మహేష్, ఎం రాములు, ఎండి ఆజం, బి ఆంజనేయులు, డి నారాయణ, సిద్ధార్థ్, డి మహిపాల్, డి విష్ణుచైతన్య, డి సాయిబాబా, జీ వంశీ, డి రమేష్, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళు లర్పించారు.

### చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## అర్పించిన మాజీ కౌన్సిలర్ కుమార్, రజక సంఘం నాయకులు

శంషాబాద్ సిదాంతి వద్ద నిర్వహించిన స్మరణ సభలో పలువురు ప్రజాప్రతినిధులుశంషాబాద్, సెప్టెంబర్ 10(ప్రజా గొంతుక) తెలంగాణ రైతాంగ ఉద్యమ చరిత్రలో అజరామరంగా నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘనంగా స్మరించారు. శంషాబాద్ సిదాంతి వద్ద మాజీ కౌన్సిలర్ కుమార్, శంషాబాద్ మున్సిపాలిటీ రజక సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు %-% "సమాజంలోని అణగారిన వర్గాలకు అండగా నిలిచి, భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం. మహిళా శక్తి ప్రతీకగా, రైతాంగ ధైర్యసాహసాలకు ప్రతిబింబంగా నిలిచిన ఆమె త్యాగాలు తరతరాలకు మార్గదర్శనం చేస్తాయి" అని పేర్కొన్నారు."ఐలమ్మ చూపిన పోరాట మార్గం మనందరికీ ఆదర్శం. అణగారిన వర్గాలు, కూలీలు, రైతుల కోసం ఆమె చేసిన త్యాగం నేటికీ స్ఫూర్తినింపుతోంది. తెలంగాణ ఆవిర్భావం వెనుక ఉన్న నిజమైన వీరాంగనల త్యాగాలను తరతరాలు గుర్తుంచుకోవాలి" అని రజక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు భావోద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.





## అచ్చంపేటలో ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :- తెలంగాణ రైతాంగ పోరాటంలో అజరామరమైన పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు అచ్చంపేటలో ఘనంగా నిర్వహించారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం పోరాడిన ఐలమ్మ త్యాగ స్ఫూర్తిని ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు స్మరించుకున్నారు.వేడుకలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపూర్ రాజేందర్, ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, సాయి నగర్ కాలనీ 2వ వార్డ్ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు, బీసీ సంఘం జేఏసీ నాయకుడు కాశన్న యాదవ్, కోఆప్షన్ మెంబర్ మహబూబ్ ఆలీ, ఓ మహేశ్వర దేవస్థాన చైర్మన్ మాధవ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అలాగే రజక సేవా సంఘం నాయకులు భోగరాజు అశోక్, కేతపల్లి వెంకటేష్, సుంకరి రమణయ్య, కేతపల్లి పర్వతాలు, సుంకరి లింగమయ్య, కాకుండూరి రవి, దుగ్గి పర్వతాలు, సుంకరి శ్రీనివాసులు, సుంకరి బాలకృష్ణ, సుంకరి మహేష్, సుంకరి సురేష్, మామిళ్లపల్లి నిరంజన్, సుంకరి ఆంజనేయులు, లింగం మల్లేష్, భోగరాజు కిష్టయ్య, సుంకరి బాలనారాయణ, కోటగిరి శీను తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం గుడి గుట్ట వద్ద కూలిన కల్వర్టు

వెంకటాపురం సెప్టెంబర్ (10) ప్రజా గొంతుక రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం-చర్ల ప్రధాన రహదారిపై రామచంద్రపురం పంచాయతీ పరిధిలోని గుడి గుట్ట శ్రీ ఆంజనేయస్వామి, ఆలయం సమీపంలో పూర్వకాలంలో నిర్మించిన స్లాబ్ కల్వర్టు బుధవారం తెల్లవారుజామున కూలిపోయింది. స్టేట్ హైవే నెంబర్-12పై ప్రతిరోజా వందలాది ఇసుక లారీలు 50-60 టన్నుల భారంతో ప్రయాణించడంతో వంతెనలు, కల్వర్టులు బలహీనమవుతున్నాయని అధికారులు తెలిపారు. ఇటీవల ఏకన్నగూడెం సమీపంలో రాళ్లవాగు వంతెన కూలిపోగా, అక్కడ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇదే రహదారిపై వీరభద్రారం వద్ద కుక్కతోర్రి వాగు వంతెనకు వైబ్రేషన్ వస్తోందని ఇంజనీరింగ్ అధికారులు గుర్తించారు. ఈ పరిణామాల మధ్య గుడి గుట్ట సమీపంలోని కల్వర్టు సగభాగం కూలిపోవడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రహదారిపై కర్రలు ఏర్పాటు చేసి ఒకే పక్కన వాహనాలు అనుమతిస్తు న్నారు. అయితే, కల్వర్టు పూర్తిగా కూలిపోతుందనే భయంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





## రామకృష్ణాపూర్ రజక సంఘం

### ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని ఏ జూన్ బి జూన్ రజక సంఘం నాయకులు ఘనంగా నిర్వహించినారు సంఘం అధ్యక్షులు నడిగోట తిరుపతి గౌరవ అధ్యక్షులు మణికంఠ రాజయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ కు పూలమాలలు వేసినారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతి జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేసినారు రజకులు ఆర్థికంగా శారీరకంగా వైద్య విద్య పరంగా వెనుకబడి ఉన్నారు, మా యొక్క ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచాలని వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలని, ధోబి గాడ్స్ నిర్మించాలని, ఎస్సీ జాబితాలో చేర్చి వారికి రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఇతర రాష్ట్రాల్లో రజకులు ఎస్సీ జాబితా కొనసాగుతున్నారు ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా స్వయంగా రజకుల యొక్క సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగినది, అదేవిదంగా తెలంగాణ ప్రభుత్వం కూడా రాజకుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారి యొక్క అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గంగాధర సతీష్ కొలిపాక మల్లికార్జున్ అంజలి బిక్షపతి వెంకటేష్ మారుతి మల్లయ్య సత్తయ్య శంకర్ రమేష్ లక్ష్మి జాలిగం రాజేశ్వరి గామలపాటి రాంబాబు కంచర్ల శ్రీనివాస్ నడిగోట నాగరాజు కనుకయ్య సమ్మయ్య రామచందర్ పోగుల మల్లయ్య తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు







## జాతీయలోక్-అదాలత్ నుసద్వినియోగంచేసుకోండి.

రాజీమార్గమే,రాజమార్గం. జిల్లాఎస్పీటీశ్రీనివాసరావు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. సెప్టెంబర్ 13.2025 న జరగనున్నజాతీయలోక్-అదాలత్,లోరాజీపడడానికి అవకాశం ఉన్న అన్నికేసులలోకక్షిదారులు రాజీ



పడవచ్చుననీజిల్లాఎస్పీటి.శ్రీనివాసరావు తెలియజేశారు.క్షణికావేశంలో జరిగిన తప్పులనుసరిదిద్దుకోవడానికిరాజీమార్గమేరాజమార్గమనికావునసెప్టెంబర్13.2025నజరగనున్నజాతీయలోక్-అదాలత్,నుసద్వినియోగంచేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. లోక్-అదాలత్,కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మీడియాతోమాట్లాడుతూ,క్షణికావేశంలో చేసే తప్పులనుసరిదిద్దుకోవాడానికిలోక్-అదాలత్ అనేదిఒకమంచిఅవకాశంఅని,అనవసరగొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలుచేసుకోకూడదని,జిల్లావ్యాప్తంగానమోదైన,చాలాకాలంగాపెండింగ్,లోఉన్న,రాజీకుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడుటకు జాతీయ లోక్-అదాలత్,నుసద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఈసందర్భంగాజిల్లాఎస్పీరాజీ పడదగినకేసుల వివరాలనుతెలియజేశారు.క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితంసంబంధితకేసులు,బ్యాంకురికవరీ,విద్యుత్,చౌర్యంకేసులుచెక్,బౌన్స్,కేసుల్లోఇరువర్గాల మధ్యరాజీకిఅవకాశం ఉంటుందనీ జిల్లా ఎస్పీ అన్నారు. కానిస్టేబుల్,నుండిఅధికారులవరకుప్రతిఒక్కరుభాధ్యతగావ్యవహరించి, రాజీ పడదగిన కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్నిఎక్కువకేసులు రాజీపడేలాచూడాలన్నారు.జాతీయలోక్-అదాలత్,ద్వారా,సత్వరపరిష్కారం జరుగుతుందని ఈకార్యక్రమంపైకక్షిదారులకుఅవగాహనకల్పించాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావుతెలిపారు.

## భాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీకి ఆర్థిక సాయం



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ : చదువుల్లో రాణిస్తున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో భాగం సేవా ఫౌండేషన్ ఒక అడుగు ముందే ఉంటుంది. ఫౌండేషన్ సేవలను కొనసాగిస్తూ బోనకల్ మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సిహెచ్ పూజిత కి ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగం రాకేష్ రూ. 10 వేలు ఆర్థిక ప్రోత్సాహం అందించారు. తల్లిదండ్రులు లేని పూజిత అమ్మమ్మ తాతయ్యల వద్ద ఉంటూ ఇంటి పనుల్లో చేదోడువాదోడుగా ఉంటూనే క్రమశిక్షణతో చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిందని భవిష్యత్తులో పట్టుదలతో ఉన్నతమైన చదువులతో తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఏకాగ్రత అంకితభావంతో చదివితే లక్ష్యాలను సాధించడం కష్టమేమీ కాదన్నారు. పేద మధ్య తరగతి వర్గాలకు చెంది చదువులపై మక్కువ చూపే విద్యార్థులకు భాగం సేవ ఫౌండేషన్ భరోసాగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ రవి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## శంషాబాద్ విమానాశ్రయంలో 14 కోట్ల గంజాయి స్వాధీనం

బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడు సయ్యద్ రిజ్వీ అరెస్ట్శంషాబాద్. సెప్టెంబర్ 10(ప్రజా గొంతుక) శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మరోసారి భారీగా గంజాయి రవాణా బహిర్గతమైంది. బుధవారం సాయంత్రం భద్రతా అధికారులు తనిఖీల్లో రూ.14 కోట్ల విలువైన గంజాయిని పట్టుకున్నారు.బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ ప్రయాణికుడి సామాను తనిఖీ చేయగా, అందులో 13.9 కిలోల గంజాయి దొరికింది. నిందితుడిని హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ రిజ్వీగా గుర్తించిన అధికారులు అదుపులోకి తీసుకున్నారు.గంజాయి విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ.14 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.ఇకపై ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని విమానాశ్రయ భద్రత అధికారులు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఈగిల్ టీమ్స్‌ను ఏర్పాటు చేసి డ్రగ్స్, గంజాయి రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, తరచూ వెలుగుచూస్తున్న డ్రగ్స్ దందాలు ఆందోళన కలిగిస్తున్నాయి.నిపుణులు మాట్లాడుతూ రాష్ట్రం డ్రగ్స్ రవాణాకు కేంద్రంగా మారుతున్న ప్రమాదం ఉంది. ఇటీవల ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు హైదరాబాద్‌లోనే రూ.12 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను పట్టుకోవడం, సమస్య తీవ్రతను చాటుతోంది. భవిష్యత్తులో మరింత కఠిన చర్యలు తీసుకోవాలి" అని సూచించారు.

# తెలంగాణ తెగువ చాకలి ఐలమ్మ



సెప్టెంబర్ 10 చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా.. ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు తెలంగాణ అంటేనే ఒక తెగువ ఒక చైతన్యం ఒక పోరాటం ఆనాటి తెలంగాణ సాయుధ పోరాటంలో సామాన్యులే శివంగులై పోరు చేసి గర్జించిన సందర్భం అది ఆ పోరాటంలో చాకలి ఐలమ్మ ది కీలక భూమిక తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలోనే చాకలి ఐలమ్మ పోరాటం కీలక ఘట్టం నాటి నైజాం సంస్థానంలో దొరలు దేశ్ముఖ్ లు భూస్వాములు పెత్తందారులు నిజాం కు పన్నుకడుతూ గ్రామాలపై అధికారం బుకాయించేవాళ్ళు అలాంటి రాచరిక పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి సామాన్య ప్రజల్లో చైతన్యం రగిలించింది చాకలి ఐలమ్మ.భూమి,భుక్తి, వెట్టి చాకిరి విముక్తికై జరిగిన పోరాటంలో ఐలమ్మది కీలక పాత్ర:బి నిజాం నిరంకుశత్వం రాజ్యమేలుతున్న తరుణంలో వెనుకబడిన కులాల ప్రజలు దొరల ఇళ్లల్లో పొలాల్లో వెట్టి చాకిరి చేస్తుండేవారు ప్రజలు ఎనలేని పన్నుల భారంతో సతమతం అవుతున్న తరుణంలో కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితురాలైన చిట్యాల (చాకలి ఐలమ్మ) నిజాం రాజ్యంలో జరుగుతున్న అఘాయిత్యాలు పట్ల ఆంధ్ర మహాసభ ప్రేరణతో ఊరు ఊరునా వాడ వాడల ప్రజలను చైతన్యం చేస్తూ నిజాం మరియు,దొరల ఆగడాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ ప్రేరణతో ముందుకు సాగి ఇంకా ఎన్నాళ్లు వెట్టి చాకిరి చేస్తాం. అని భావించిన ఐలమ్మ పాలకుర్తి సమీపంలోని మల్లంపల్లి మత్తేదారుకొండలరావుకు చెందిన 40 ఎకరాల భూమిని మొత్తం కౌలుకి తీసుకొని ఐలమ్మ దంపతులు భూమి సాగు చేసుకునేవారు ఈ క్రమంలో తన పొలంలో పనిచేయడానికి నిరాకరించి స్వతహాగా భూమి సాగు చేసుకుంటున్న ఐలమ్మ ఎదుగుదలను చూసి ఓర్వలేని విసునూరు రామచంద్రారెడ్డి ఐలమ్మ మరియు వారి కుమారులు వీళ్లతో పాటు మరికొంత మందిపై కేసులు బనాయించి జైలుకు పంపడం జరిగింది కానీ న్యాయం ఐలమ్మ పక్షాన ఉండటంతో దేశ్ముఖ్ కి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. ఈ క్రమేన ఐలమ్మ పై పగ పెంచుకున్న దేశ్ముఖ్ ఆమె కుటుంబాన్ని ఆర్థికంగా నిర్వర్యం చేసే కుట్రపన్నాడు. దేశముఖ్ స్థానిక పోలీస్ పటేల్ పట్వారి శేషగిరిరావుతో కుమ్మక్కై ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని తన పేరిట రాపించుకోవడమే కాక ఐలమ్మ వేసిన పంటను కోసుకొని రమ్మని దేశ్ముఖ్ తన గుండాలు మనుషులను పంపడం జరిగింది. అప్పటికే కమ్యూనిస్టు భావాల పట్ల ప్రేరణ పొందిన ఐలమ్మ ఈ విషయం పసిగట్టి ఆంధ్ర మహాసభ కార్యకర్తలు. అయినటువంటి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి లతో తదితరులతో కలిసి దేశ్ముఖ్ గుండాలకు తగిన బుద్ధి చెప్పి వారి ఆగడాలకు వ్యతిరేకంగా కొంగు నడుముకు చుట్టి కొడవలి చేత పట్టి ఆగ్రహ జాలలు రగిలించి తన పంటను ఇంటికి చేరవేసింది ఐలమ్మ ఆమె చేసిన పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టులు పాలకుర్తి విస్నూర్ దేశ్ముఖ్ దొర ఇంటిపై దాడి చేసి మొత్తం ధాన్యాన్ని ప్రజలకు పెంచడమే కాకుండా దొరకు సంబంధించిన 90 ఎకరాల భూమిని కూడా పెద ప్రజలకు పంచడం గమనహర్వం.ఇది సహించని ఓర్వలేదు దొర ఐలమ్మను తన గడికి పిలిపించి ఈ క్షణం నిన్ను చంపితే ఏం చేస్తావని ప్రశ్నించగా నన్ను చంపుతే నా కొడుకులు నీ అంతు చూస్తారని ఘాటుగా జవాబు ఇచ్చింది. ఆమె చూపిన తెగువ ప్రేరణ నేటి తరాలకి స్ఫూర్తిదాయకం అని చెప్పుకోవచ్చు ప్రతి గ్రామ,గ్రామనా సాయుధ పోరాట జ్వాలలు రగిలించిన చాకలిఐలమ్మ దేశుమ్ఖ్ చెరసాలల నుండి తన భూమిని దక్కించుకోవడమే కాక దున్నేవాడిదే భూమి అని కొంగు నడుముకు చుట్టి పోరు సడిపి దొర ఏందిరో దొర పీకుడు ఏందిరో అని అనేక భూస్వామ్య,వ్యతిరేక ప్రజా పోరాటాలకు నాంది పలికింది. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ఆమె త్యాగం చిరస్మనియం.1985 సెప్టెంబర్ 10న చాకలి ఐలమ్మ వృద్ధాప్యంతో కన్ను మూసింది ఇండియన్ ఆన్ సంగ్ హీరోస్ లో చాకలి ఐలమ్మ. ఇంతటి ఘన కీర్తి సాధించిన ఐలమ్మ పేరిట హైదరాబాదులోని కోటి ఉమెన్స్ కళాశాలకు చాకలి ఐలమ్మ మహిళ విశ్వవిద్యాలయంగా పేరు పెట్టడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ నేటి యువత చాకలి ఐలమ్మ స్ఫూర్తిని పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె ప్రఖ్యాతి ఖండాంతరాలకు విస్తరించాలని కాంక్షిస్తూ.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి, వేడుకలు రజక సంఘం ఆధ్వర్యంలో,ఘనంగా, నిర్వహించిన, డాక్టర్ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ :







సత్తుపల్లి సెప్టెంబర్ 10, ప్రజా గొంతుక న్యూస్:పట్టణం.రజక కమ్యూనిటీ హాల్. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన , ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను సత్తుపల్లి పట్నంలో,%జ% డాక్టర్ మట్టా దయానంద%స్త్ర% ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్:ఎమ్మెల్యే రాఘమై, దయానంద్ మాట్లాడుతూ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి%స్త్ర% విముక్తి కోసం, కొంగు నడుము చుట్టి, చేత కొడవలి పట్టి, దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనల ఎగిసిపడేలా చేసిన చాకలి ఐలమ్మకు తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని తెలియజేశారు. అనంతరం రజక కమ్యూనిటీ హాల్. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆమె పోరాట పటిమనుస్మరించుకున్నారు..తెలంగాణ వీరనారి ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా వెట్టిచాకిరి విముక్తిని పారద్రోలి,భూమి కోసం ,భుక్తి కోసం పోరాడిన ధీశాలి మన చాకలి ఐలమ్మ అని అన్నారు.ఆమె ఆశయాల సాధనకు నేటి యువత అడుగులు వేయాలనీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.అనంతరం దోబి ఘాట్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందబాబు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్షులు విరివాడ నాగభూషణం, నిమ్మటూరి రామకృష్ణ,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి పట్టణ రజక సంఘం నాయకులు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా, తెలంగాణా తల్లి చాకలి ఐలమ్మ కు, నివాళులర్పించిన బీసీ సంఘం నేతలు :




సత్తుపల్లి సెప్టెంబర్ 10, ప్రజా గొంతుకు న్యూస్ :తెలంగాణా తల్లి చాకలి ఐలమ్మ కు, ఘన నివాళులు అర్పించిన, రజక బీసీ సంఘ నేతలు : అణిచివేత వివక్ష దోపిడీకి వ్యతిరేకంగా దొరల నిరుంకుశ పాలన పై తిరుగుబాటు చేస్తూ కొడవలి చేత పట్టి రజాకార్ల తెలంగాణా పొలిమేరల వరకు తరిమికొట్టిన అగ్గిపిడుగు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా బుధవారం నాడు జాతీయ బీసీ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో, సత్తుపల్లి మెయిన్ రోడ్డు బిఎస్ఎన్ఎల్,ఆఫీస్ వద్ద తెలంగాణా విప్లవ అగ్గిరవ్వ చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆ సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు నారాయవరపు శ్రీనివాస్ సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ తో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ,తెలంగాణా బిడ్డలుగా ఈ ప్రాంతంలో నివసించే ప్రతి వేక్తి చాకలి%ఆ% ఐలమ్మ రక్త బిందువులు గా ఆమె యొక్క ఉద్యమ స్ఫూర్తి నీ గుండెల్లో నింపుకొని మన హక్కుల సాధన కోసం%ట% ఉద్యమించాలని పిలుపునిచ్చారు గతం లో రాజకీయా పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమ కారులు ఆమె యొక్క స్ఫూర్తి తోనే తెలంగాణా రాష్ట్రాన్ని సాధించుకున్నాం అని చెప్పిన విషయాన్ని గుర్తించుకొని 79 సవంత్సరాల స్వతంత్ర భారతదేశ%శీ% లో విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగాల్లో దోపిడీ కీ గురవుతున్న బీసీ సమాజం చేస్తున్న 42 శాతం, ఉద్యమం లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో,రజక సంఘము సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూశనం,బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి టోపీ శ్రీను,యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షులు మరీదు ప్రసాద్,తెలంగారపు అప్పారావు ,కంటే అప్పారావు ,రామూర్తి, సాంబా, నిమ్మగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మండలంనేర్మట గ్రామంలో సంవత్సరాలు గడిచిన వాడకంలోరాని వాటర్ ఫిల్టర్.




సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం:(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, చండూర్): సుమారు 8 సంవత్సరాల నుండినేర్మట గ్రామంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ గారి ఎంపీ నిధుల నుండి లక్షల రూపాయలు వెచ్చించి వాటర్ ఫిల్టర్ మిషన్స్ అన్ని తెచ్చి, హౌస్ లో ఫిటింగ్ చేశారు కానీ, వాడకానికి ఉపయోగంలోకి తీసుకరాకపోవడం వలన ప్రజలు అసంతృప్తికి గురవుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం నేర్మట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వాడకంలోకి రాని వాటర్ ఫిల్టర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బూర నర్సయ్య గౌడ్ గారి ఎంపీ నిధులనుండి లక్షల రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యార్థం కోసం వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసి మంచినీరు అందించాలని లక్ష్యంతో నిర్మాణం చేసినప్పటికీ సంవత్సరాలు గడిచిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎంపీడీవో మీద, ఎంపీడీవో గారు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల మీద చెప్పుకుంటూ పరిష్కారం చేయకుండా దాటవేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన వాడకంలోనికి తీసుకురావాలని జిల్లా అధికారులను కోరుతున్నాము. లేనియెడల గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, కలిమెరసైదులు, నారపాక శంకరయ్య, నరసింహ, నారపాక లింగయ్య, బల్లెం చంద్రమ్మ, జిల్లా లింగమ్మ, కొంపల్లి ముత్తమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో భారీ బైకు ర్యాలీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం ,జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం వాజేడు నుండి భద్రాచలం వరకు రోడ్లు మొత్తం గుంతలు పడి బ్రిడ్జిలు కుంగిపోయి ఉన్నాయి.తక్షణమే వాటికి మరమ్మత్తులు చేయాలని, కష్టాల్లో ఉన్న రైతులకు సరిపడ యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ లు చర్ల గాంధీ బొమ్మ సెంటర్ నుండి గుంపేనగూడెం వరకు భారీ బైకు ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి చర్ల తాసిల్దార్ కి వినతి పత్రం అందచేయడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వెంకటాపురం నుండి భద్రాచలం వరకు దాదాపు 50 కి పైగా ఇసుక ర్యాంపులు నడుస్తున్న కారణంగా వేల ఓవర్ లోడ్ లారీలు వెంకటాపురం నుండి భద్రాచలం వరకు తిరుగుతున్న కారణంగా వెంకటాపురం మండలం యాకన్న గూడెం బ్రిడ్జి కుంగిపోయి గత మూడు నెలలుగా రాకపోకలు బంద్ అయి వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే ప్రజల బాధలు ప్రభుత్వానికి పట్టనట్టే వుంది అని అర్థం అవుతుంది. అదేవిధంగా తక్షణమే నష్టపోతున్న రైతులకు 50 వేల టన్నుల మెట్రిక్ యూరియాని అందించాలని అట్లాగే దెబ్బతిన్న రోడ్లను మొత్తం బాగు చేయాలని కుంగిపోయిన వంతెనల దగ్గర హై లెవెల్ వంతెనలు నిర్మించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్డి.అజీజ్.ఎస్.కె సాదిక్ డివిజన్ యూత్ నాయకుడు అనిల్. పోలూరి సుజాత.బుద్ధ రాజు.తెల్లం లక్ష్మీనారాయణ.సూర్యనారాయణ రాజు. బుల్లేబ్బాయి.యూత్ అధ్యక్షుడు సతీష్. బిసిసెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు.ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాము.కుక్కడపు సాయి. సంతపూరి సతీష్.చందు.మామిడి రాజు. ఎడ్లరామదాసు.కొమరయ్య. అలవాల కృష్ణ.సుధాకర్.కొంగూరి సోమరాజు.సాంబ.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 11 సెప్టెంబర్ 2025

# రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘం ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ




కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10 ( ప్రజా గొంతుక )జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప సంక్షేమ సంఘం ఎన్నికల్లో భాగంగా మంగళవారం నామినేషన్ల ఉపసంవరణ గడువు ముగియడంతో చతుర్ముఖ పోటీ నెలకొంది. అందులో భాగంగా నాలుగు క్యాడర్ల అభ్యర్థులు పోటీలో నిలుచారు. 1). తల్లోజు శ్రీనివాస్ ఆచారి:- అధ్యక్ష అభ్యర్థి (ధనస్సు గుర్తు), లక్ష్మణ్:- ప్రధాన కార్యదర్శి అభ్యర్థి(టీవీ గుర్తు), (2). గార్లపాటి ప్రభాకర్:- అధ్యక్ష అభ్యర్థి (బొంగరం గుర్తు), గుదే.వెంకటేష్:- ప్రధాన కార్యదర్శి అభ్యర్థి(టేబుల్ ఫ్యాన్ గుర్తు), (3). ధర్మారపు అంజయ్య:- అధ్యక్ష అభ్యర్థి(బుల్లెట్ బండి గుర్తు), ముచ్చెంతల భూపతిరెడ్డి:- ప్రధాన కార్యదర్శి అభ్యర్థి(లేడి గుర్తు), (4). యువరాజ్:- అధ్యక్ష అభ్యర్థి (ఉంగరం గుర్తు), అరుణ్ కుమార్:- ప్రధాన కార్యదర్శి అభ్యర్థి(క్యారం బోర్డ్ గుర్తు). ఈ సందర్భంగా ప్రత్యర్థులు జోరుగా ఎన్నికల ప్రచారంలో తలమునకలైనారు. ఢీ... అంటే ఢీ... అంటూ ఒకరికొకరు పోటీపడి ప్రచారం చేస్తున్నారు. ఎవరికివారు గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. కొందరు తాము కాలనీకి చేసిన మంచిపనులే తమను గెలిపిస్తాయనే ధీమాతో ఉంటే మరికొందరు ప్రజలు మార్పు కోరుకుంటున్నారు కాబట్టి మేమే గెలుస్తామనే భరోసాతో ఉన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను తీర్చే దిశగా ఎవరికి వారు హామీలను గుప్పిస్తూ, వాగ్దానాలు చేస్తూ ఓటర్ మహాశయులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. హామీల్లో భాగంగా స్థానికంగా నెలకొన్న త్రాగునీరు, కరెంటు, వీధి దీపాలు, డ్రైనేజీ, ఆర్టీసీ బస్సు సౌకర్యం, కమ్యూనిటీ హాల్, మహిళా భవన్ లాంటి ప్రధాన సమస్యలను తీరుస్తామని హామీలు ఇస్తూ వాగ్దానాలు చేస్తున్నారు. కానీ స్థానిక ప్రజలు మాత్రం గత నలభై రోజులుగా త్రాగునీటి కోసం తంటాలు పడుతూ నాయకులపై తీవ్రమైన ద్వేషంతో రగిలిపోతున్నారు. సంక్షేమ సంఘం ఎన్నికలు అంటేనే విముకత చూపుతున్నారు. దానికి ప్రధాన కారణం కాలనీలో ఏళ్ల తరబడి నెలకొన్న ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు నేటికీ స్థానిక సంక్షేమ సంఘం నాయకులు గానీ , ప్రజా ప్రతినిధులు గానీ శాశ్వత పరిష్కారం చూపకపోవడమే. "రాజులు మారినా రాజ్యాలు మారలేదు" అనే సామెత నానుడి అక్షరాల ఈ రాజీవ్ గృహకల్ప కాలనీకి వర్తిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ క్లిష్టమైన పరిస్థితుల్లో ఈనెల 14వ తేదీన జరగబోయే స్థానిక సంక్షేమ సంఘం ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందోనని ఉత్కంటతో ఎదురు చూస్తున్న గృహకల్ప వాసులు.



# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి: (సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ).

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దొరల పెత్తనాన్ని ఎదిరించిన దీశాలి ఐలమ్మ అని, ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని వారు కొనియాడారు. పాలకుర్తి మండలంలో మల్లంపల్లి దొరల నుంచి భూములు కౌలుకు తీసుకొని పండించిన పంటలపై విస్నూర్ దేశ్ ముఖ్ కిరాయి గుండాలతో దాడులు నిర్వహించి ధాన్యాన్ని స్వాధీన పరుచుకునే క్రమంలో ఆంధ్ర మహా సభ కార్యకర్తలు ఐలమ్మ అండగా నిలిచారని, కిరాయి రౌడీలను తరిమికొట్టి పండించిన ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి తీసుకువచ్చారని ఆయన అన్నారు. పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యంతోపాటు 90 ఎకరాల భూమిని ప్రజలకు పంచారని ఆయన అన్నారు. ఐలమ్మ భూ పోరాట మొదలుకొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చివరి వరకు 4,000 మంది అమరులైనారని, మొత్తం పది లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిన చరిత్ర ఐలమ్మ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొమ్మరగోని నరసింహ,బిఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులుఈరటి శ్రీశైలం ( దేవరాజ్ ),గ్రామ శాఖ కార్యదర్శిబల్లెం స్వామి, రజక సంఘం నాయకులు నాగిళ్ల లక్ష్మణ్, గ్రామ ప్రజలు బురకల యాదయ్య, ఓర్సు అంజయ్య, సోనాగోని అంజయ్య,సిలువేరు రాములు, కొప్పోలు వెంకన్న, నారపాక మల్లయ్య, నారపాక రాములు, కొత్తపల్లి వెంకన్న, బుచ్చమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులపై దాడులు దూషణలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



సూరారం సెప్టెంబర్ 10 ( ప్రజా గొంతుక )బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు, దూషణలు, కులవివక్షాత్మక వ్యాఖ్యలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి, సూరారం సీఐ సుధీర్ కృష్ణలకు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఫిర్యాదు సమర్పించారు. శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్ దరఖాస్తులో వివరించిన ప్రకారం %-%దొమ్మరి పోచంపల్లి గ్రామం దుండిగల్ పీఎస్ పరిధి లో బ్రాహ్మణుడు ఆలయ గర్భగుడిలో పూజలు చేస్తున్న సమయంలో ఒక వ్యక్తి అక్రమంగా గర్భగుడిలోకి ప్రవేశించి ఆయనపై దాడి చేశాడనీ సూరారం కాలనీ సంతోష్‌నగర్ సూరారం పీఎస్ పరిధి లో సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్య స్వామి ఇంటిపై ఇంటిపక్కవారు పలుమార్లు దాడులు చేయడంతో పాటు అసభ్య పదజాలంతో దూషణలు చేయడం వ్యక్తిగతంగా అవమానించడం శారీరక%-%మానసిక వేధింపులకు పాల్పడడం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలు ఫిర్యాదులు ఇచ్చినా.. వారిలో ఎటువంటి మార్పు లేదని తెలిపారు. ఈ ఘటనలు శాంతి భద్రతలకు ముప్పు కలిగిస్తుండటంతో పాటు, బ్రాహ్మణ సమాజ గౌరవం దెబ్బతింటోందని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంఘ సభ్యులకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గోగులపాటి కృష్ణమోహన్ ఫిర్యాదులో కోరారు. ఈ సందర్భంగా ఏసిపి శంకర్ రెడ్డి ఫిర్యాదుపై స్పందిస్తూ కులపరమైన దూషణలు, వ్యక్తిగత దాడులను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు. ఫిర్యాదు అందజేసిన వారిలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గద్దం రాంబాబు, సంఘం ప్రధాన కార్యదర్శి నిట్టల వెంకట వీరభద్ర సుబ్రహ్మణ్య స్వామి, కార్యదర్శులు రాచపూడి ప్రభాకర్, సింహాచలం శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, అచ్యుతుని ఫణీంద్ర, గద్దం గోవర్ధన్, వెంకటరమణ చారి, కులకర్ణి వెంకటరావు, లవ్లేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెట్రోల్‌బంక్‌ప్రారంభోత్సవం లో పాల్గొన్న తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పోచారం మున్సిపాలిటీ కాచివాని సింగారం లో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోలియం పెట్రోల్ బంక్ ను యజమాని సందీప్ ఆహ్వానం మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,ఆర్ వి ఫౌండేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని పెట్రోల్ బంకును ప్రారంభించడం జరిగినది. అనంతరంవారికి శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి రవి మాట్లాడుతూ వినియోగ దారులకు నాణ్యమైన ఇందనం అందజేయాలనీ, వినియోగ దారులకు 24 గంటలు అందుబాటులో ఉంటూ, స్నేహపూర్వకంగా ఉండాలని అలాగే వారి వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని అన్నారు. ఇంక ఈ కార్యక్రమం లో సత్య నారాయణ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,తిరుమలేష్, నరేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ విజయోత్సవ వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం రోజున ఎన్డీఏ కూటమి బలపరచిన అభ్యర్థి సిపి.రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా విజయోత్సవ వేడుకలు భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన ఉపరాష్ట్రపతి సిపి.రాధాకృష్ణన్ విజయోత్సవ వేడుకలు ఘనంగా టాపాకాయలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి బిజెపి నాయకుల, కార్యకర్తల, మహిళా మోర్చా నాయకురాలు, బిజెపి అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి , మాజీ జెడ్పిటిసి గుర్రాల మల్లేశం , బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా పెద్దపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ,ఎన్డిఏ కూటమి అభ్యర్థి సిపి.రాధాకృష్ణన్ ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి పై 152 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం జరిగింది అని తెలుపుతూ,సిపి రాధాకృష్ణన్ తమిళనాడు వాసి అని ,వారు 16ఏళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్ లో చేరీ కష్టపడి పని చేసి తెలంగాణ గవర్నర్ గా నియామకం కావడం జరిగింది. బీజేపీ బీసీ బిడ్డను అభ్యర్థిగా నియమిస్తే కాంగ్రెస్ అగ్రవర్ణాల కుటుంబం నుంచి వచ్చిన సుదర్శన్ రెడ్డి ని నియమించడం జరిగింది. బీసీల వెంట బిజెపి ఉన్నదని ప్రజలు గుర్తించాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ వైఖరి పై బీసీలకు అన్యాయం పై ముసలి కన్నీరు కారాస్తూతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి విజయం సాధిస్తుందని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా మోర్చా నాయకురాలు, యువ మోర్చా నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, దళిత మోర్చా నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# దిశ,దీన,కర్మ, కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్: ఎమ్మెల్యే దంపతులు

సత్తుపల్లి సెప్టెంబర్ 10, ప్రజా గొంతుకు న్యూస్: నాగుపల్లి గ్రామం లో, దశ, దీన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. అశ్వారావుపేట నియోజకవర్గం నాగుపల్లి గ్రామం లో, పామాయిల్ డివిజినల్ ఆఫీసర్ రాధాకృష్ణ . అమ్మ కీ " శే " లు నాయుడు రాములమ్మ దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన, ఎమ్మెల్యే రాగమయి. ఈ కార్యక్రమం లో, ఏఎంసి, చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కందిమల్ల కృష్ణ రావు,నాగుపల్లి,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.






RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా, వీరనారి సాకలి ఐలమ్మ 40వ, వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న, సిఐటియు,జిల్లా ఉపాధ్యక్షులు. మల్లూరి చంద్రశేఖర్.



సత్తుపల్లి సెప్టెంబర్ 10, ప్రజా గొంతుక న్యూస్ : సత్తుపల్లి నియోజకవర్గం లోని, వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలో, ఘనంగా భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా, సిఐటియు జిల్లా,ఉపాధ్యక్షులు మల్లూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ,వెల్ఫేర్ బోర్డును రక్షించుకోవాలి: వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ చూపిన పోరాట స్ఫూర్తితో భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ను కార్పొరేట్లకు ప్రభుత్వం అప్పగించకుండా ఉండే దానికి బిల్డింగ్ వర్కర్స్ పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.బుదవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో%ఫ్ర% సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ కమిటి ఆధ్వర్యంలో జెండా గద్దె వద్ద ఐలమ్మ 40 వ వర్ధంతి సభ జరిగింది.అట్టి సభలో పాల్గొన్న మల్లూరు ఇల్లమ్మ చిత్రపటానికి పుష్పాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటి ఏర్పాటు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులోని పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించే కుట్ర చేస్తుందన్నారు.కార్మికుల పిల్లల,భార్యల కాన్పుల సమయంలో ఇచ్చే ఆర్థిక సాయం 30%శ్రీ% వేలను లక్షకు పెంచాలని,కార్మికుల కుమార్తెల,కార్మికురాళ్ళ వివాహ సమయంలో ఇచ్చే కానుక 30 వేలను లక్షకు పెంచాలని,పిల్లల చదువులకు స్కాలర్ షిప్పులు ఇవ్వాలని,పనులు లేని సమయంలో భృతి కల్పించాలని,58 ఏళ్లు నిండిన కార్మికులకు ఆసరా పింఛనుతో సంబంధం లేకుండా నెలకు 6 వేల రూపాయల చొప్పున పింఛను ఇవ్వాలని,కేరళ,పంజాబ్,తమిళనాడు రాష్ట్రాల్లో మాదిరిగా భవన కార్మికుల స్వంత గృహాల నిర్మాణానికి ఇందిరమ్మ ఇళ్ల తో సంబంధం లేకుండా ఐదు లక్షల రూపాయలు వెల్ఫేర్ బోర్డు నుండి ఇవ్వాలని,జ్వరాలకు,ప్రమాదంలో గాయపడిన సందర్భంలో వైద్య ఖర్చుల కొరకు,రెస్ట్ పీరియడ్ కు కొంత ఆర్థిక సాయం అందించాలని కోరుతూ ఈ నెల12 న బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు ఖమ్మం నగరంలోని%ఫ్ర% మంచికంటి మీటింగ్ హాలులో జరగనున్నాయని అట్టి మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు చేసిన పోరాటాల ఫలితమే ప్రమాద భీమా సొమ్ము ఆరు నుండి పది లక్షలకు, సహజమరణ భీమా సొమ్ము లక్ష నుండి రెండు లక్షలకు పెంచారని తెలిపారు.సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముందుగా జిల్లా మహాసభల జయప్రదాన్ని కాంక్షిస్తూ బిసిడబ్ల్యూయు జెండాను గ్రామ అధ్యక్షులు షేక్ బాజీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో: కార్యదర్శి దూసా సత్యనారాయణచారి, శ్రీనివాసచారి,రత్నాచారి,అబ్బదాసరి రమేష్, నాగులమీరా,బాషా తదితరులు పాల్గొన్నారు.




# చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి, సభలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు: జాజిరి శ్రీనివాస్ :

సత్తుపల్లి సెప్టెంబర్ 10, ప్రజా గొంతుక న్యూస్: సత్తుపల్లి మండలం కాకరపల్లి గ్రామంలో, చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మతోన్మాదానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.బుధవారం కాకర్లపల్లి గ్రామంలో చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సభ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి పార్టీ హిందూ ముస్లిం పోరాటంగా వక్రీకరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటమంతా వెట్టిచాకిరికి, దున్నేవాడికి భూమి కావాలని డిమాండ్తో సాగిందన్నారు. నాటి వీర తెలంగాణ స్ఫూర్తితో సమస్యలు లేని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం%% ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనంధరావు, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బండి వేలాద్రి, కావూరి వెంకటేశ్వరరావు, వేపులపాటి పుష్పావతి, బండి సత్యవతి, కేళోతు బిక్షం, సమీనా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకుపోరాటంఆగదు



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్ రిపోర్టర్/ నూక రాందాసు గురుకుల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించినందుకు ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు భయపడేది లేదని బిఆర్ఎస్వి రాష్ట్రమాజీ ప్రధాన కార్యదర్శి రాజోజుల శివకుమార్ అన్నారు.రాష్ట్రంలో గురుకుల విద్యాలయాలలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం కోసం బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల బడిబాట కార్యక్రమం ద్వారా గురుకులాల సందర్శన కోసం వెళ్ళినప్పుడు సుల్తానాబాద్ పట్టణంలోని టీ జిఎస్ డబ్ల్యు గురుకుల బాలుర కళాశాల వసతి గృహం వద్ద అక్రమంగా అరెస్టు చేసి రాజోజుల శివకుమార్,చుక్క శ్రీనివాస్ , నాయిని అన్వేష్ , ఐత సాయి ల పై కేసులు నమోదు చేయడం జరిగిందని, ఆ కేసులో భాగంగా బుధవారం రోజున సుల్తానాబాద్ కోర్టులో హాజరు కావడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగ బి ఆర్ ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజోజుల శివ కుమార్, గురుకుల బాట పెద్దపెల్లి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు భయపడేది లేదని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత గాలికి వదిలేసిన విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ సూచనల మేరకు గురుకుల బడిబాట కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గురుకుల వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురుకుల సందర్శనకు వెళ్ళినప్పుడు ఎక్కడికి అక్కడ పోలీసులతో అడ్డుకుంటూ అక్రమంగా అరెస్టు చేసి మాపైన అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారు .అక్రమ కేసులు పెట్టి మమ్ములను ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ అప్పటినుండి నేటి వరకు గురుకులాల విద్యాలయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకుండా గురుకులాల్లో పాముకాటుకు విద్యార్థులు చనిపోతే , ఫుడ్ పాయిజన్లు అయితే కనీసం కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు గురుకులాలను సందర్శించి విద్యార్థులకు ధైర్యం చెప్పి చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఓదార్పు ఇవ్వకుండా విద్యాశాఖను రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని,జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకులలో వరుసగా పాముకాటుకు ఇద్దరు విద్యార్థులు చనిపోతే ఏదో వచ్చమా అన్నట్టుగా మంత్రులు ,ఎమ్మెల్యేలు వచ్చి సందర్శించి మాత్రమే వెళ్లారు .అక్కడ ఉన్న విద్యార్థులకు ధైర్యం చెప్పలేదు ,తల్లిదండ్రులకు భరోసా ఇవ్వలేదు,ఎస్సీ, ఎస్టీ , బీసీ , మైనార్టీ , బడుగు బలహీన వర్గాల పిల్లలను చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతుందని, ఆ కుట్రలో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేటి వరకు కూడా రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండా విద్యాశాఖను పూర్తిగా నిర్వీర్యం చేస్తూన్నారు.ఎక్కడ ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే సమీక్షలు నిర్వహిస్తూ ఉంటాడు ,ఆ సమీక్షల ఫలితం శూన్యం రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులు దోపిడీకి గురవుతున్న పేద విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలు చెప్పుకోవడానికి విద్యాశాఖ మంత్రి లేడు ముఖ్యమంత్రి ని కలుద్దాం అంటే కలవనివ్వరు ,మరి అలాంటప్పుడు విద్యార్థుల సమస్యలను పరిష్కరించేది ఎవరు? విద్యాశాఖ మీద కనీస అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి ప్రవర్తించడం విద్యార్థులను అవమానించడమే మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీ విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా లేదు, పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు 10,000 ,ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు 15,000,డిగ్రీ పాసైన విద్యార్థులకు 25,000 పీజీ పాసైన విద్యార్థులకు లక్ష, ఎంఫీల్, పిహెచ్డి పాసైన విద్యార్థులకు 5 లక్షలు 18 సంవత్సరాలు నిండిన మహిళ విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు,యూత్ కమిషన్ ఏర్పాటు చేసి వడ్డీ లేకుండా 10 లక్షల రుణం,ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి కింద ప్రతినెల 4000,విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇలా చెప్పుకుంటూ పోతే మీరు ఇచ్చిన హామీలు అమలు చేయడం చాతకాదు .ఫీజు రీయింబర్స్మెంట్ రాక డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్ల కోసం కళాశాలకు వెళ్తే వారి వద్ద నుండి కళాశాలలో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను ఇబ్బందులు గురిచేస్తున్నారు మీరు వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలికానీ విద్యార్థి నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి రాక్షస ఆనందం పొందుతున్నారు ఖబర్దార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నెలకొన్న విద్యార్థి సమస్యలను పరిష్కరించి విద్యాశాఖ మంత్రిని నియమించేంతవరకు కూడా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మంత్రులను ,ఎమ్మెల్యేలను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని బిఆర్ఎస్వి పక్షాన నిరసన కార్యక్రమాలు చేస్తూ ఉంటామని తెలిపారు.



# న్యాయవాదులపై ప్రత్యర్థులు దాడి చేయడం హేయమైన చర్య.

ప్రజా గొంతుక న్యూస్ /సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. ఇటీవల మల్కాజ్ గిరి కోర్టు సీనియర్ అడ్వకేట్, మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు సురేష్ బాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు ఎండి జహీర్ అలీ లపై దాడులను ఖండిస్తూ నిరసనగా బుధవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని, తమ విధులలో భాగంగా నోటీసులు ఇచ్చేందుకు వెళ్తున్న న్యాయవాదులపై ప్రత్యర్థులు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. బి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మీరాజం, పబ్బతి లక్ష్మి కాంత రెడ్డి, భూసారపు బాల కిషన్ ప్రసాద్, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, అవునూరి సత్యనారాయణ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విరోచిత పోరాటం ప్రతి కార్యకర్తకుస్ఫూర్తి



సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు పిలుపు శంషాబాద్, సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక):తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విరోచితంగా పోరాడిన చాకలి ఐలమ్మ త్యాగాలను ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని సిద్ధాంతి కాలనీలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ %-% "ఐలమ్మ ఒక సామాజిక వర్గానికి సంబంధించిన నాయకురాలు కాదు%ౌ% అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన నాయకురాలు" అని గుర్తుచేశారు.ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలన, ఫ్యూడల్ ప్రభువుల దుర్మార్గాలపై జరిగిన సాయుధ రైతాంగ పోరాటం నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆనాడు కమ్యూనిస్టులు ప్రాణాల పణంగా పెట్టి పోరాడిన తీరు నేటి సమాజానికి ఆదర్శమని చెప్పారు.అలాగే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను మతం%-%కులం అంటగట్టి వక్రీకరించేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆయన విమర్శించారు. సాయుధ పోరాటంతో సంబంధం లేని నాయకులు తెలంగాణ విలీనంపై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి రాజేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, రజక సంఘం నాయకులు రమేష్ రాజు, నాగేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్, రమేష్, రత్నం తదితరులు పాల్గొన్నారు.



# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ ఎంతోమందికి స్ఫూర్తి..నెమలి అనిల్ కుమార్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి న్యూస్ టుడే హైదరాబాద్,నాడు తెలంగాణ ఉద్యమంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా చురుకుగా పాల్గొని ప్రతిఘటించినటువంటి వీర మహిళ ధైర్యశాలితెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత,తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం ఈరోజు మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు,వివిధ పార్టీ నాయకులు పాల్గొని ఐలమ్మకి ఘన నివాళులు అర్పించారు అదేవిధంగా ఎలిఫెంట్ సర్కిల్ వద్ద ఉన్న విగ్రహాల గుట్ట మీద త్వరలో ఏర్పాటు చేసే చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 11 సెప్టెంబర్ 2025

# వెట్టి చాకిరి అణచవేత కోసం పోరాడిన యోధురాలే చాకలి. ఐలమ్మ



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా మండల అధ్యక్షుడు నిటూరి. శ్రీనివాస ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ పేరును పెద్దపల్లి జిల్లాకు పెట్టాలని ఈ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ,ముఖ్యంగా చాకలి ఐలమ్మ 1895 లో తెలంగాలా వరంగల్ జిల్లా గుండ్రపత్తి గ్రామంలో ఆమె పుట్టారు. ఆమె పేదరికం లో సాధారణ మహిళలుగా ఉన్నారు అప్పుడు ఉన్న పెత్తందారుల దౌర్జన్యానికి అక్కడున్న రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు అప్పట్లో వెలమ దొర ఆమె భూమిని ఆక్రమించారూ.ఐలమ్మ వెని తిరగకుండా పోరాటం చేసి తన భూమిని కాపాడుకుంటూ అక్కడున్న రైతాంగా ఆదర్శవంతరాలుగా నిలిచింది అప్పుడు ఒక మహిళ వచ్చి పోరాటం చేయడం అంటే ఆమె ధైర్యం స్ఫూర్తి పోరాటం అని సూక్తులు ఆయుధాలుగా చేసుకొని పోరాడిన వీర వనిత వీర మహిళ చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి అణచవేత కోసం పోరాడైన యోధురాలే ఈ చాకలి ఐలమ్మ మరి ఆమె 1989 మరణించడం జరిగింది ఈరోజు మనం చూసుకుంటే రజకులు వీర మహిళలుగా అభివృద్ధి చెంది రజకుల పైన జరుగుతున్నటువంటి దాడులేవైతే ఉన్నాయో వాటిని ఖండించే విధంగా ఇలాంటి చాకలి ఐలమ్మ లాగా వీర మహిళలై ఒక చరిత్ర సృష్టించాలని మన రజక కులాన్ని చూస్తేనే మాట్లాడితేనే భయపడే ఒక ధైర్యాన్ని మన సోదరి సోదరీమణులకు ఉండాలని ప్రత్యర్థుడు ఎంత బలమైన వాడైనా కావచ్చు రజక అనే పదం వింటే వాడు వెన్నెల్లో వణుకు పుట్టేలాగా మన బిడ్డలు బావి భవిష్యత్తు తరాలకు ఒక చరిత్ర తిరగరాయాలని కోరుకుంటూ..నిట్టూరి అంజయ్య మాట్లాడుతూ,వీరనారి చాకలి ఐలమ్మ మా రజక కులాల్లో పుట్టడం మేము ఎంత గౌరవ పడుతున్నాం కొనియాడారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు నిట్టూరి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు. నిట్టూరి రాజేశం, మాజీ పట్టణ అధ్యక్షులు నిట్టూరి మైసయ్య,నిట్టూరి అంజయ్య, కొత్తకొండ శ్రీనివాస్,నిట్టూరి దీపక్,నిట్టూరి కృష్ణ,తోటపల్లి సంతోష్, నిట్టూరు ఓదేల్, నిట్టూరు అశోక్,నిట్టూరు పోషాలు, నిట్టూరి గణేష్, నిట్టూరి సతీష్,నిట్టూరి శ్రీనివాస్,నిట్టూరి గణేష్,నిట్టూరి శంకర్,తోటపల్లి ప్రశాంత్,పెద్దపల్లి రాజు,నిట్టూరు ప్రవీణ్.




## విజయ కో-అపరేటివ్ హౌస్ బిల్డింగ్ కమిటీ ఎన్నికల్లో

# హన్మంత్ రెడ్డి ప్యానల్ గెలుపు

హైదరాబాద్ సెప్టెంబర్10 ( ప్రజా గొంతుక )హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10-సీ లోని విజయ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ కమిటీ ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ అధ్యక్షుని ఎన్నికలు మంగళవారం కాలనీలోని కల్చరల్ సెంటర్ హాల్ లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఆయన ప్యానెల్ తరఫున పోటీ చేసిన 11 మందిలో 10 మంది విజయం సాధించారు.కొలన్ ప్యానెల్లో ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీ లో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి విజయం సాధించారు. మాజీ మంత్రి రెడ్యా నాయక్ ఆయన గెలుపొందారు. ఉమన్ క్యాటగిరీ వి. సీతామాధురి, ఓపెన్ క్యాటగిరీ పి.గాయత్రీ లత, కే ముత్యంరెడ్డి, పి.ర వీంద్ర, వై.రంగారావు, ఎం.సురేందర్రెడ్డి, ఎన్.సూర్యప్రకాశరావు, ఏ.సందీప్రెడ్డి, కొలన్ హన్మంత్ రెడ్డి గెలుపొందారు.రంజిత్ రెడ్డి ప్యానెల్ లో అనుపమరెడ్డి ఒక్కరే విజయం సాధించారు.మొత్తం 304 ఓట్లకు గాను 227 ఓట్లు పోలయ్యాయి. రంజిత్ రెడ్డి ప్యానెల్, హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి.మేనేజింగ్ కమిటీలో 11 మంది కార్యవర్గ సభ్యులకు గాను ఈ ఎన్నికలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారంతా మరో సమావేశం ఏర్పాటు చేసుకుని చీఫ్ అడ్వైజర్ గా (నగర్ కర్నూల్ ఎంపీ) మల్లు రవి, అధ్యక్షులు గా కొలన్ హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్ సూర్య ప్రకాష్ రావు,ప్రధాన కార్యదర్శిగా ఏ సందీప్ రెడ్డి, కోశాధికారిగా వి. సీతామాధురి కమిటీ సభ్యులుగా కె.ముత్యం రెడ్డి, పి.రవీంద్ర,ఎం.సురేందర్ రెడ్డి, పి.గాయత్రీలత, సి. అనుపమ రెడ్డి లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నివాసితులు సినీ ఫీల్డ్ పొలిటికల్ ఫీల్డ్ కు సంబందించిన పలువురు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయికి వ్యతిరేకంగా పోరాడుదాం

వలిగొండ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ గంజాయి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ నిర్మిలించాలని నిరసన వ్యక్తం చేశారు చాపకింది నీరుల ప్రవహిస్తున్న డ్రగ్స్ దంద కోట్ల రూపాయల మాఫియాగా




ఎదుగుతుంటే డ్రగ్స్ నిర్మూలన కోసమే ఏర్పడిన ఈగల్ నార్కోటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ఎలైట్ యాక్షన్ గ్రూప్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఇటువంటి సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు ఇటీవల చర్లపల్లి ఇండస్ట్రియల్ లో ఏరియాలో కోట్లు విలువ చేసే డ్రగ్స్ సంబంధిత కెమికల్స్ పట్టుపడం సిగ్గుచేటు అన్నారు భగత్ సింగ్ కలలుగన్న స్వరాజ ఆకాంక్షలు నెరవేరలేదన్నారు విద్యార్థులకు యువతకు ఆదర్శప్రాయుడైన భగత్ సింగ్ స్ఫూర్తితోనేటి యువత చెడు మార్గాలను చెడు అలవాటును విడనాడాలని అన్నారుఅందుకే భగత్సింగ్ 118 వ జయంతి సందర్భంగా స్టాఫ్ డ్రగ్స్ స్టోర్ స్పోర్ట్స్ అనే కార్యక్రమం ముందుకెళ్లాలని పిలుపునిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు సాయి రేవంత్ సిపిఐ నాయకులు పోలేపాక యాదయ్య బొడిగ సుదర్శన్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు




# చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు...

-గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్. డి.రాజు ఆధ్వర్యంలో... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె. ఎస్. డి.రాజు ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రోగ్రాం ఆఫీసర్ కె.ఎస్. డి.రాజు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తి వారి జీవనాధారం 1940-44 మధ్య కాలంలో విసునూరు దేశముఖ్ రామ చంద్రారెడ్డి మరియు రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది. ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడా నికి దొర ఎవ్వడు నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి మీరు దక్కించుకోగలరనిఅంటూమాటల్ని తూటాలుగా మలుచుకొని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రధాన భూమిక వహించిందని,చాకలి ఐలమ్మ పోరాట పటిమను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళా కళాశాల పేరును వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా నామకరణ చేశారని చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు వర్ధంతి కార్యక్రమంలో లెక్చరర్లు శ్రీదేవి, రాఘవేంద్ర, జయరాజు, ఆయేషా, భరత్ కుమార్,సుప్రజా,నాన్.టీచింగ్ సిబ్బంది గోపాల్, మోహన్, నరసింహులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.



# బిఆర్ఎస్ పార్టీలోకి రండి..అందరూ కలిసికట్టుగా పనిచేద్దాం..

బిఆర్ఎస్ పార్టీలోకి అమరవాయి కృష్ణారెడ్డిని ఆహ్వానించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక ): గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరవాయి కృష్ణారెడ్డి గారిని వారి స్వగృహం లో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారు మర్యాదపూర్వకంగా కలిసి,బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వా నించారు.ఈ సందర్భంగా ఈనెల 13వ తేదీన గద్వాలకు కేటీఆర్ గారు వస్తున్న నేపథ్యంలో పార్టలోకి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,డి.శేఖర్ నాయుడు,వెంకటేష్ నాయు డు,వీరేష్,ఎస్.రాము,బాసు గోపాల్,శ్రీ రాములు,సామెలు,అంజి,చిన్న యాదవ్,గోవర్ధన్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలిఐలమ్మ40వవర్ధంతి

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిది రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని రజక కులస్తులు ఘనంగా చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘము అధ్యర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆమె చేసిన తిరుగుబాటు ను గుర్తుచేసుకున్నారు. భూస్వాములు, పెత్తందార్లకు ఆమె సింహస్వప్నమని దున్నేవాడికే భూమి కావాలని, వెట్టిచాకిరి నుంచి పేదలకు విముక్తి కల్పించాలని నినదించిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు.నాటి నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటు చేసి ప్రజలను ఉద్యమంలోకి తీసుకొచ్చిన ఐలమ్మ సా



యుధ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడింది. ఉమ్మడి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో నిరుపేద చాకలి కుటుంబంలో జన్మించిన ఐలమ్మకు పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో వివాహమైంది. నాడు కులవృత్తితో పిల్లలను పోషించలేని స్థితిలో మల్లంపల్లికి చెందిన కొండల్రావు తల్లి జయప్రదాదేవి వద్ద బీడు భూమిని కౌలు కు తీసుకొని వ్యవసాయం చేసింది. 60 గ్రామాలకు కేంద్రంగా విస్నూరులోని భూస్వామి రాపాక రామచంద్రారెడ్డి నియంతృత్వానికి, గూండాయిజానికి వ్యతిరేకంగా నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అగ్నికణంలా పోరాడింది. ఆమె పోరాట ఫలితంగా జనగామ డివిజన్లో వేలాది ఎకరాలు పేదలకు దక్కాయి. 1985 సెప్టెంబర్ 10న వీరనారి కన్నుమూసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రజక కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి

# అందరికీ ఆదర్శం. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:10:: మద్దూరు న్యూస్::తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీర వనిత, మహిళా శక్తికి ప్రతిగా నిలిచిన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం దగ్గర, బుధవారం




నాడు సిపిఎం మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతు, దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన త్యాగం అమూల్యమని అన్నారు. నాడు కమ్యూనిస్టు పార్టీ అండతో ఎర్రజెండాను భుజాన ఎత్తుకొని దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని, వెట్టి చాకిరి పోవాలని, సాగిన పోరాటంలో పాలకుర్తిలో రైతులు పండించిన ధాన్యాన్ని ఐలమ్మ పండించిన పంటను దోచుకు రమ్మని విస్నూర్ రామచంద్ర రెడ్డి దొర తన మనుషులను పంపగా వారిని ఎదిరించి పోరాడి వారిపై ధైర్యంగా దాడి చేసిన గొప్ప ధైర్యశాలి ఆమె అని అన్నారు. భూమికోసం భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పోరాడిన విధానం నేటికీ స్ఫూర్తిదాయమన్నారు. అదేవిధంగా ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలు ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిట్టల నరేష్, ఇరుమాళ్ళ రమేష్, అల్గా ఐలయ్య, కిష్టయ్య, పిడిశెట్టి సాయిలు, రజక సంఘం నాయకులు పిడిశెట్టి రాజు, పిడిశెట్టి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# మండల్ అధికారులతో సమీక్ష సమావేశం

ముఖ్య అతిథి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్ ఎంపీడీవో జలంధర్ రెడ్డి తహసిల్దార్ దశరథ ఎంపీఓ కేదేశ్వర్. వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మున్సిపల్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ కు ఘన నివాళులర్పించిన



జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్.ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చాకలి ఐలమ్మ విగ్రహం , మున్సిపాలిటీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమేష్,స్థానిక నాయకులు అధికారులతో కలిసి ఘన నివాళులు అర్పించిన పేద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ,చిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26, 1895 – సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,చాకలి ఐలమ్మ పోరాటాన్ని గుర్తు చేసిన అన్నయ్య గౌడ్ . మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ లో అప్పటి పరిస్థితుల్లో ఐలమ్మ వీర వనిత గా నిలిచి ఉద్యమించారని ఐలమ్మ ఉద్యమానికి పలువురు ఆకర్షితులై ఆమెను ఆదర్శంగా తీసుకున్నారని కొనియాడారు.తొలి భూ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచి ఉద్యమించిన గొప్ప వనిత ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు , రఫిక్ దేవేందర్ కుమార్ ,సుల్తానాబాద్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు నీ ఘనంగా సన్మానించిన...

జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ కమిటీ నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా సెప్టెంబర్ 10 (బుధవారం ):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపా ధ్యాయులగా గుర్తించిన వారిని ఘనంగా సన్మానించడంజరిగింది.జిల్లాఉపాధ్యాయులుగా గుర్తించిన వారు మన స్వేరోస్ కావడం చాలా సంతోషంగా ఉంది అని జిల్లా స్వేరోస్ నాయకులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. మహనీయ ఆలోచన విధానాలు కలిగి భవి ష్యత్ లో ఇంకా గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరడం జరిగింది.అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించడం గుర్తించిన నల్లబోతుల కరుణకార్ కి కూడా ఇద్దరికీ శుభాకాంక్షలు తెలి యపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర మెంబర్ దేవన్న, గౌరవ అధ్యక్షులు అంజి, సీనియర్ స్వేరో వేమన,మరియు స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బండారి సునంద్, ఉపాధ్యక్షులు రఫి ,మరియు టీచర్ యువరాజు, మధు టీచర్, ఆనంద్, ముని,మౌర్య స్వేరో, తదితరులు పాల్గొనడం జరిగింది.



## సాక్షి జర్నలిస్టు రఘునందన్‌ను పరామర్శించిన టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

ప్రమాదాల సమయంలో భద్రతా నియమాలు పాటించాలి %–% సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా జర్నలిస్టుల సంక్షేమం మా బాధ్యత %–% టిడబ్ల్యుజెఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ షాద్ నగర్ సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక): ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేశంపేట మండలం సాక్షి జర్నలిస్టు రఘునందన్ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా (కెపి) మాట్లాడుతూ %–% "ప్రయాణాల్లో ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి. జర్నలిస్టులు తరచూ రోడ్డు ప్రయాణాలు చేయాల్సి రావడంతో మరింత జాగ్రత్త అవసరం. రఘునందన్ త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకుంటున్నాం" అన్నారు.టిడబ్ల్యుజెఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ %–% "జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతపై శ్రద్ధ వహించడం మా బాధ్యత. ఇలాంటి ప్రమాదాల సమయంలో సంఘం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటాం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కస్తూరి రంగనాథ్, నరసింహ రెడ్డి తదితరులు పాల్గొని రఘునందన్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షించారు.




## ఘనంగా, సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో, చిట్యాల ఐలమ్మ 40 వ,వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న, మోరంపూడి పాండు. కొలికపోగు సర్వేశ్వరరావు.

సత్తుపల్లి సెప్టెంబర్ 10, ప్రజా గొంతుక న్యూస్: సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ,సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు స్థానిక ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు అనంతరం సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి రజాకార్ల భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె పోరాట పటిమ చూపించారు అని రైతాంగాన్ని కూడగట్టి తమ భూములు చేసుకున్న సేద్య ఫలాలను తమకే దక్కాలని భూస్వాముల ఆగడాలు ఇక చెల్లవని రైతాంగం సమీకరించి సాయుధ పోరాటానికి ఊపిరి, అన్ని అన్నారు. చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు ఎందరికో ఆదర్శనీయమ కొనియాడారు నిజాం దౌర్జన్యాలకు పరాకాష్టకు చేరటం వల్ల తెలంగాణ సాయుధ పోరాటం ఆవిర్భవించింది అన్నారు, దేశ స్వతంత్ర పోరాటంలో నిజాం పై పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదన్నారు.తెలంగాణ చరిత్రను అమరుల త్యాగాలను చదవాలని సూచించారు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వీరులు త్యాగాన్ని వృధా కానివ్వమని వారి ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ పనిచేస్తుందని భవిష్యత్తు ఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రావుల రాజబాబు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కోలికపోగు సర్వేశ్వరరావు, మోరంపూడి వెంకట్రావు, భాస్కర్, రాము నల్లగట్ల, వెంకటేశ్వరావు, జిలాని ,సైదా , మీరాజ్, శివ వలి, జిలాని, రామకృష్ణ వెంకన్న, శివ,శ్రీనివాసరావు బడే మియా, నభి, కుమారి, పుష్పవల్లి, రజిని మరియు తదితరులు పాల్గొన్నారు.



## పచ్చదనమే ప్రాణాధారం %-% చెట్ల నాటే కార్యక్రమంతో రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ జన్మదిన వేడుక

పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం కాకుండా ఒక చెట్టు నాటాలని పిలుపురాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక):తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం (టీఎస్ఎస్ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్వాహకులు %–% "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. చెట్ల నాటకం భవిష్యత్ తరాలకు ఆమ్లజని అందించే గొప్ప బహుమానం. పుట్టినరోజు సందర్భంగా కేకులు కోయడం కాకుండా ఒక్కో చెట్టు నాటితే సమాజానికి మేలు జరుగుతుంది. పచ్చదనమే ప్రాణాధారం" అని పేర్కొన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట్ రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీసాల వంశీ, కడ్తాల్ మండల అధ్యక్షుడు రేవంత్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మణ్, కళాశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మానవ అక్రమ రవాణ నిర్మూలనలో అందరి పాత్ర అవసరం

ఎంఈఓ భాస్కర్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /నాగర్‌కర్నూల్ :– మానవ అక్రమ రవాణాను సమూలంగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు.నాగర్‌కర్నూల్‌లోని జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్లో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తున్న నేరం. ముఖ్యంగా పేద, మధ్యతరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువగా బారిన పడుతున్నారు. గ్రామ స్థాయి నుంచే ప్రజలు అప్రమత్తంగా ఉండి అవగాహన కల్పిస్తే మాత్రమే దీన్ని అరికట్టవచ్చు" అన్నారు.సమాజంలో అవగాహన పెంపొందించడమే కాకుండా, సైబర్ ట్రాఫికింగ్ వంటి కొత్త ముప్పులను తల్లిదండ్రులు, టీచర్లు గుర్తించి పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించారు. ప్రజ్వల సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఇప్పటివరకు 30 వేల మంది అమ్మాయిలు, మహిళలను రక్షించామని తెలిపారు. చిన్నారులు, యువతులు సోషల్ మీడియా వలలో చిక్కుకుని ట్రాఫికింగ్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.శిక్షణా కార్యక్రమంలో మానవ అక్రమ రవాణా పద్ధతులు, బాధితులపై ప్రభావాలు, సైబర్ ఆధారిత అక్రమ రవాణా, సంబంధిత చట్టాలు (బి.ఎన్.ఎస్,ఐటిపిఏ,పిఓసిఎస్ఓ, పిసిఎంఎ, జైజై యాక్ట్), అలాగే సఖి, భరోసా సెంటర్స్, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్లు 1098, 100, 181, 1930 గురించి పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ రాజశేఖర్ రావు,జిహెచ్ఎం లత, ఎస్.ఎ డిఆర్పి కిరణ్, ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్ మిథాలి రాజ్, శ్రీలత, రాధికతో పాటు పలు జిల్లా టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## ప్రిన్స్ మెడికల్ హాల్.ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక వలిగొండ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు పైన మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఫ్రెండ్స్ మెడికల్ షాపును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బుధవారం.ప్రారంభోత్సవం చేశారు మెడికల్ షాప్ యజమాని జి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల మెడిసిన్స్ ప్రిన్స్ మెడికల్ షాపులో అందుబాటులో ఉంటాయని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా హెూల్సేల్ ధరలకే ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్ నాయకులు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య గంధమల్ల నరసింహ వెంకట్ పాపిరెడ్డి కొండూరు భాస్కర్ కాసుల వెంకన్న బత్తిని సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శం..కొండ శ్రీనివాస్



మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ ఫేస్ టు కాలనీకి చెందిన కాలనీ మాజీ ప్రధాన కార్యదర్శి ,గౌరవ అధ్యక్షులు, విద్యావేత్త ,అక్షర విజేత జర్నలిస్ట్ శ్రీ కొండ శ్రీనివాస్ చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వారికి పూలమాలతో నివాళు లర్పించడం జరిగినది .అనంతరం కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ గా ఉన్నా ఆమె చాకలి ఐలమ్మగా చరిత్రకెక్కింది .నాటి తెలంగాణ ఉద్యమంలో వెన్ను చూపని ఉద్యమకారునిగా, పెత్తందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా తొలి భూమి పోరాటానికి నాంది పలికిన వీర వనిత ,సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన ధైర్యశాలి. స్త్రీ శక్తికి ఆదర్శంగా నిలిచిన గొప్ప మహెూన్నత వ్యక్తి. అలాంటి వ్యక్తిని మనం ఈరోజు గుర్తు చేసుకోవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. చాకలి ఐలమ్మ సేవలకు గుర్తింపుగా 2002 నుండి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నది

## చందన పాఠశాలలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండల కేంద్రం చందనా పాఠశాలలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా చాకలి ఐలమ్మ గారి వర్ధంతిని నిర్వహించడం జరిగింది . ఈవ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి అవ్వారు రామేశ్వరి మరియు మరియు అధ్యాపక బృందం ఐలమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి అవ్వారు రామేశ్వరి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐలమ్మ రజక కులంలోన పుట్టి రత్నదీపమై మెరిసిందని,తెలంగాణ ఘన సాయుధ పోరాటంలో తనదైన శైలిలో వీరత్వాన్ని చాటిందని, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడి నిలిచిన మొదటి మహిళా అని,కులవృత్తి చాలక 40 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని కౌలు చేసి పంటలు బాగా పండించిందని మండిన పట్వారి, దేశముఖి రామచంద్రారెడ్డి తో కలిసి కుట్రలు చేస్తే వారి అన్యాయాన్ని ఎదిరించి వరంగల్ నుండి హైదరాబాద్ వరకు నడిచి వెళ్లి కోర్టులో కేసు వేసి గెలిసిన మొదటి మహిళ అని అటువంటి వీరవనితను ఆదర్శంగా తీసుకొని అందరూ అన్యాయం ఎక్కడ జరిగినా ఎదిరించాలని న్యాయపోరాటంతో ఏదైనా సాధ్యమని,ఐలమ్మ చదువుకోకపోయినా తెలివితేటలతో శక్తియుక్తులతో శత్రువులను చీల్చి చెండాడిందని, ఐలమ్మ శ్రీ శక్తి రూపమని నాతి కిరీటమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. స్వప్న, పద్మ,అర్చన, జీ. స్వప్న జగదీశ్వరి, కవిత,దీప,లావణ్య, ఉష, తేజ,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం11 సెప్టెంబర్ 2025

# రైతులకు యూరియా ఇచ్చేదాకా బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది.

**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి  ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి రిపోర్టర్/ నూక రాందాసు**

కాంగ్రెస్ పార్టీ రైతులకు సకాలంలో అందించాల్సిన యూరియా ఇవ్వకుండా అరిగోస పెడుతుందని పెద్దపల్లి బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి  అన్నారు. బుధవారం రోజున రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని కోరుతూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి కమాన్ వద్దకు ర్యాలీ నిర్వహించి, కమాన్ వద్ద పెద్ద ఎత్తున రైతులు ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులందరూ కలిసి దాసరి మనోహర్ రెడ్డి  ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు వెంటనే యూరియా ఇవ్వాలని, సన్నబడ్లకు చెల్లించాల్సిన బోనస్ వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు.  ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు అవసరమైన యూరియా ఇవ్వమని అడిగితే నానారకాలుగా, రైతులను అవమానించే విధంగా మాటలు మాట్లాడుతూ, యూరియా కోసం లైన్లలో నిలబడ్డ రైతులను ఉద్దేశించి,  కిరాయికి తీసుకొచ్చి పెట్టారనీ , అంతేకాకుండా వచ్చే పంట కోసం కూడా రైతులు  యూరియాను నిలువ చేసుకుంటున్నారని తప్పుడు మాటలు మాట్లాడడం శోచనీయమన్నారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుండా రేపు వస్తది, మాపు వస్తది అంటూ కాలయాపన చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గస్థాయిలో రైతు సోదరులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యూరియా ఇవ్వాలంటూ,  ఈ ప్రభుత్వాన్ని కోరుతూ ర్యాలీ తీసి, రాస్తారోకో చేయడం జరుగుతుందన్నారు.  మనకు అవసరమైన యూరియా కోసం, మన హక్కుగా మనం  కొట్లాడాలని,  మనకు రావాల్సిన దాని కోసం కచ్చితంగా మనం అడగాల్సి ఉంటుందని,  అడగంది అమ్మ అయినా బువ్వ పెట్టదన్నట్టు, ఈ ప్రభుత్వాన్ని నిలదీయకపోతే మనకు యూరియా వచ్చే పరిస్థితి లేదని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.  రైతులు ఆరుగాలం కష్టపడి  భూమి దున్ని, నాటు వేసి, మొదటి దఫా మందులు వేసుకొని యూరియా వేయడానికి యూరియా వైపు చూస్తే,  ఒక్క యూరియా బస్తా ఇవ్వకుండా,  ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతుందన్నారు.  ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, అదేవిధంగా దాదాపు 420 వాగ్దానాలు చేసి, ప్రజలను నమ్మించి ఓట్లు వేసుకొని గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం, ఇప్పటివరకు ఏ ఒక్కటి నెరవేర్చకుండా, రైతులను, విద్యార్థులను, మహిళలను, దివ్యాంగులను, వృద్ధులను ప్రతి వర్గాన్ని నిలువునా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముంచుతా ఉందన్నారు. ఆరోజు వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి, ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లకు మాత్రమేనని మాట మార్చిన ఈ ప్రభుత్వం,  రైతుల దగ్గర కొనుగోలు చేసిన సన్నవడ్లకు ఇచ్చే బోనస్ పూర్తిస్థాయిలో ఇప్పటికీ రైతులకు వేయలేదన్నారు. రైతుబంధు రెండు దఫాలు కోత పెట్టి, 15 వేల హామీని తుంగలో తొక్కి, 12 వేల రూపాయలు కేవలం ఒకే ఒక దఫా వేసిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఆరోజు అధికారం కోసం రెండు లక్షల రుణమాఫీ,  ప్రభుత్వం వచ్చిన వెంటనే చేస్తామని చెప్పిన, ఈ కాంగ్రెస్ పార్టీ, ఈరోజు ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయకుండా చుక్కలు చూపిస్తా ఉన్నదన్నారు.   ఆరోజు కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు వచ్చేదనీ, కానీ ఈరోజు కరెంటు కోతలు పెడుతూ,  లోవోల్టేజ్ కరెంటు ఇస్తున్నారన్నారు. దీని ద్వారా మోటార్లు కాల్తా ఉన్నాయనీ, స్టార్టర్లు కాలుతా ఉన్నాయన్నారు. ఈ వ్యవస్థను పట్టించుకునే నాధుడు లేదని వాపోయారు. ఇటువంటి విపత్కర పరిస్థితులు అన్నీ దాటుకుంటూ, రైతులు కష్టపడి పండించుకుంటున్న పంటకు యూరియా కావాలని అడిగితే,  వాటిని కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటు అన్నారు.  పది సంవత్సరాలలో కెసిఆర్ పాలనలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్న రైతులు, ఈరోజు ఇంత దారుణమైన పరిస్థితుల్లోకి రైతులకు నెట్టివేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆరోజు మోసపు మాటలు, దగా మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ,  ఈరోజు రైతులను నిలువునా మోసం చేస్తుందన్నారు.  ఇంత జరుగుతూ రైతులు ఇంత గోస పడుతున్న ఈ ప్రభుత్వానికి గాని, ఈ ముఖ్యమంత్రి కి గాని,  ఈ వ్యవసాయ శాఖ మంత్రి కి గాని నిమ్మకు నీరెత్తినట్టు ఉందన్నారు.  రైతులు ఈరోజు యూరియా కోసం పడుతున్న తిప్పలను ఇప్పటికైనా గ్రహించి, రైతులకు యూరియా అందించే చర్యలు వెంటనే ఈ ప్రభుత్వం తీసుకోవాలన్నారు.  యూరియా ఇవ్వకుండా రేపు మాపు అంటూ,  పంట అదును తప్పిన తర్వాత యూరియా వేస్తే ఆ పంట సరియైన దిగుబడి వస్తుందా అని,  రైతుబిడ్డ అయినా రేవంత్ రెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు లకు  ఆలోచించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అదునుతప్పిన తర్వాత పంటకు యూరియా వేస్తే ఆ చేను పండుతుందా,  ఆ చేను దిగుబడి వస్తుందా అని దాసరి ప్రశ్నించారు. ఇందులో ప్రభుత్వ కుట్ర దాగుంది కావచ్చుని, సరైన సమయంలో యూరియా అందించకుండా దిగుబడి తగ్గించే ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉంది కావచ్చు అన్నారు.  పంట దిగుబడి వస్తే,  కొనుగోలు చేయాల్సి వస్తుంది,  బోనస్ ఇవ్వాల్సి వస్తుంది అనే ఉద్దేశంతో ఇవన్నీ తప్పించుకోవడానికి ఇంతటి దారుణమైన దుర్మార్గమైన ఆలోచన చేసి రైతులను యూరియా కోసం రోడ్డు ఎక్కించింది కావచ్చనీ ఆరోపించారు.  ఇంట్లో పండుకునే రైతులను యూరియా కోసం  రోడ్డుమీదకు తీసుకువచ్చి, దుకాణాల దగ్గర పండుకునే స్థాయికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ తరఫున,  పెద్దపల్లి నియోజకవర్గం రైతులందరి తరఫున దీనిని పూర్తిగా ఖండిస్తున్నామని,  ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని రైతుల కోరిక మేరకు సరిపడ యూరియా వెంటనే సప్లై చేయాలని డిమాండ్ చేశారు.  సన్నవడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి కొనుగోలు చేసి ఇప్పటికీ పూర్తి స్థాయిలో రైతులకు బోనస్ ఇవ్వకుండా రైతులకు ఇబ్బందులకు ఈ ప్రభుత్వం గురిచేస్తుందన్నారు.  ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని, వెంటనే వారికి చెల్లించాల్సిన బోనస్, అదేవిధంగా అవసరమైన యూరియాను వారికి అందేవిధంగా ఈ ప్రభుత్వ యంత్రాంగం,  ఇక్కడ ఉన్న నాయకులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.  ఈ ప్రభుత్వం రైతులకు అవసరమైన యూరియా వెంటనే సరఫరా చేయనిచో,  ఈ ప్రభుత్వంపై, ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎక్కడికి అక్కడ గ్రామాల్లో నిలదీయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జెడ్పిటిసిలు గంట రాములు, వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, మోహన్ రావులతో పాటు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు గుణపతి, ఓదెల మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు మోబిన్, సలేంద్ర రాములు, ముత్యాల రాజయ్య, నిదానపురం దేవయ్య, తాళ్లపల్లి మనోజ్,  పెంచాల శ్రీధర్, మల్లేశం, ఖదీర్ ఖాన్, కొయ్యడ విక్రం,  మేడగోని శ్రీకాంత్ ముఖీమ్, మేకల కుమార్, సలేంద్ర శ్రీనివాస్,  సందీప్ రావు, శ్యామ్, బాబురావు,  గొట్ట మహేష్,  శ్రీరాంపూర్, సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల మండలాల పార్టీ నాయకులు, ,కార్యకర్తలు పాల్గొన్నారు.పెద్దపల్లి నియోజకవర్గ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.




# కమ్యూనిస్ట్ చిట్యాల ఐలమ్మ కామ్రేడ్ చాకలి ఐలమ్మ 40.వ వర్ధంతి వేడుకలు...

**విప్లవ జోహార్లు.ఎల్కూర్ గ్రామ ప్రజలు  జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 ( ప్రజా గొంతుక):** జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్  గ్రామంలో విప్లవ జోహార్లతో మరియు  గ్రామ ప్రజల సమక్షంలో రజకుల అధ్యక్షతన వీరనారి ధైర్యశాలి చాకలి ఐలమ్మ వర్ధంతిని గ్రామంలో  ఘనంగా నిర్వహిస్తూ.. చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత-వీరు 1919లో జన్మించి 10 సెప్టెంబర్1995లోపరమవదించారు.1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో ఓరగంటి మల్లమ్మ సాయిలు కు నాలుగో సంతానంగా చాకలిఐలమ్మజన్మించింది,పాలకుర్తికి చెందిన చిట్యాల నరసయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది అప్పటికి ఆమె వయస్సు 13 సంవత్సరాలు వీరికి 5 గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం చాకలి కులవృత్తి వారికి జీవనా ధారం 1940–1944 మధ్యకాలంలో విస్నూర్ లో దేశముఖ్ రజాకారుల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ అగ్ర కులాల స్త్రీలు దొరసానులు తమను కూడా దొర అని పిలవకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడు గత్తె లలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలు విరుచుకు పడేవి తమను దొరా అని పిలవని ఉత్పత్తి కులాల స్త్రీ మీద తమ భర్తలను ఉసిగొలిపి దగ్గర ఉండి అఘా యిత్యం చేయించేవారు.ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి నువ్వెవ్వడు.నా ప్రాణం పోయాకే ఈ పంట దాన్యము,భూమి మీరు దక్కించు కోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మలుచుకొని దొరల గుండెల్లో బడా అగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది అందులో నాలుగు ఎకరాలు సాగు చేశారు. పాలకుర్తి పట్వారి వీరమనేని శేషగిరిరావుకు అయిలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది జీడి సోమ నరసయ్య నాయకత్వంలో ఆంధ్ర మహాసభ ఏర్పడింది. ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలుగా పాలకుర్తి పట్వారి శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పని చేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారి తప్పులు  నిందలు మోపి  ఐలమ్మ కుటుంబం కమ్యూనిస్టులో చేరిందని విసునూర్ దేశ్ముఖ్ రాపాక రామచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు కేసులో అగ్రనాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని ఇరికించారు. అయినప్పటికీ కోర్టులో తీర్పు దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా వచ్చింది ఐలమ్మ కుటుంబాన్ని ధాన్యం తమదేనని పంటను కోసుకు రమ్మని వంద మందిని దేశ్ ముఖ్ పంపాడు. ఆంధ్ర మహాసభ కార్యకర్తలు వారిని కోసి. వరి కట్టలు కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి చకిలం యాదగిరిలు సైతం దాన్యపు బస్తాలను భుజాలపై మోశారు కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో అయిలమ్మకు అనుకూలంగా తీర్పు వచ్చింది. రజాకారుల ఉపసేనాధిపతి ఆయన దేశ్ ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు. ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టారు ధనాన్ని ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారి ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ ఐలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు ఈ దొర గాడు అని తనలో తాను ప్రశ్నించు కొన్నది. నీ దొరోడు ఏం చేస్తాడ్రా అని మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేత బట్టి భూమి కోసం గుండాలను తరిమికొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. ఐలమ్మ భూ పోరాటంలో విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. ఐలమ్మ భూ పోరాటంలో మొదలుకొని సాయుధ రైతాంగ పోరాటం చివరి వరకు నాలుగు వేల మంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు. 10 లక్షల ఎకరాల భూమి పంచడం జరిగింది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మకు విప్లవ జోహార్లు అంటూ ఎల్కూర్ గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుభావతి.సుధాకర్, పంచాయతీ కార్మికులు, గ్రామ పెద్దలు చక్రధర్ రెడ్డి, హైదర్ సాహెబ్. గంగన్న. దుబాయ్ వెంకట్  రెడ్డి, వై చిన్న తిమ్మప్ప, ఈరన్న. డి తిమ్మప్ప. చాకలి బుచ్చన్న. రంగన్న మల్దకల్. యుగేందర్. కామ్రేడ్ రంగన్న. కామ్రేడ్ వెంకటేష్ తదితరులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వంటేరు ప్రతాప్ రెడ్డిని పరామర్శించినరామకోటిరామరాజు



సిద్దిపేట జిల్లా సెప్టెంబర్ 10 ( ప్రజా గొంతుక ) గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి ఇటీవలే స్వర్గస్తులైన విషయం తెలుసుకొని బుధవారం జగదేపూర్ మండలంలోని దౌలాపూర్ గ్రామంలో వంటేరు ప్రతాప్ రెడ్డిని కలిసి వారి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.

## సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షులు గా 2వ సారి ఎన్నికైన దబ్బటి శేఖర్



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా 2వ సారి ఎన్నికైన దబ్బటి శేఖర్ ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ 2020 సంవత్సరంలో చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా 2022 సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జులై 2024 సంవత్సరంలో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా పనిచేశానని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఐదు సంవత్సరాలుగా నా వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నేను చేసిన సేవలను గుర్తిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా రెండవసారిగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి , ఉమ్మడి జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని సమాచార హక్కు చట్టం -2005 గురించి అవగాహన కల్పిస్తానని సమాజ సేవ కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# సుల్తాన్ పూర్ గ్రామం లో రైతువేదిక వద్ద యూరియా కొరకు రైతుల ఆందోళన.

ప్రజా గొంతుక న్యూస్/ఎలిగేడుఎలిగేడు మండలంసుల్తాన్ పూర్ గ్రామం లో రైతులకు ఒక్క బత్త యూరియా దొరకక ఇబ్బంది పడుతుంటే ఎలిగేడు పిఎసిఎస్ సొసైటీ వారు గ్రామానికి లారీ లోడ్ (600) బస్తాలు లోడ్ తెచ్చి కేవలం 400 బస్తాలు మాత్రమే సుల్తాన్ పూర్ రైతు వేదిక వద్ద తెల్లవారుజామున దించడంతో తెలుసుకొన్న గ్రామస్తులందరూ ఉదయమే వెళ్లి రైతుల డిమాండ్ దృష్ట్యా 600 బస్తాలు లోడ్ మొత్తం ఇక్కడే ఇవ్వాలని రైతులందరూ ఆందోళనకు దిగారు.గ్రామానికి చెందిన మాజీ మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు రైతులకు మద్దతుగా అగ్రికల్చర్ ఏవో ఉమాపతి , సొసైటీ, ఎస్సై మదుకర్ పోలీస్ అధికారుల సమన్వయంతో లారీ పూర్తి లోడ్ 600 బస్తాలను గ్రామ రైతులందరికీ మనిషికి రెండు చొప్పున అందరికీ పంపిణీ చేపించడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వేసి గెలిపించినందుకు రైతులను మహిళలను చెప్పులు లైన్ పెట్టించి బస్తాలు ఇవ్వడం తో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణ రావు, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులపై రైతులంతా మండిపడుతున్నారని తెలిపారు.పది సంవత్సరాలు కెసిఆర్ హయాం లో లేని యూరియా ఇబ్బంది ఇప్పుడు తలెత్తడం తో కాంగ్రెస్ నాయకులు కావాలనే చేస్తున్నారు అని ఆగ్రహం వెలిబుచ్చారు. ఎలిగేడు మండలం మరియు సుల్తాన్ పూర్ గ్రామం లో సీఎం రేవంత్ రెడ్డి తో ఫోటోలు దిగడం తప్పితే రైతుల యూరియా ఇబ్బందులు మరియు ప్రజలకు ఇచ్చిన హామీల మీద శ్రద్ధ లేదని దుయ్యబట్టారు.కార్యక్రమం లో మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు తోపాటు మాజీ సర్పంచ్ సమ్మయ్య, రైతులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో, కార్మికులను, సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసిన, డాక్టర్: ఎమ్మెల్యే రాఘమై దయానంద్.







సత్తుపల్లి సెప్టెంబర్ 10, ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి పట్టణం లో, సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో, 100 రోజుల కార్యాచరణ అభివృద్ధి కార్యక్రమాలు లో పాల్గొన్న. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.సత్తుపల్లి నియోజకవర్గం.సత్తుపల్లి పట్నంలోని, పురపాలక సంఘం ఆఫీస్ లో, సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణం లో 100 రోజుల కార్యాచరణ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కార్మికుల ను సన్మానించిన, సత్తుపల్లి డాక్టర్ ఎమ్మెల్యే రాఘమై ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , మున్సిపల్ కమిషనర్ నరసింహరావు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, సత్తుపల్లి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# వీరణారి చాకలి ఐలమ్మ వర్ధంతి



ప్రజా గొంతుక న్యూస్/చౌటూపాల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామం లో వీరణారీ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి బిఆరెస్ మండల అధ్యక్షులు గిరకటి నిరంజన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమం లో అధ్యక్షులు పగిల్ల కొండయ్య, ఉపాధ్యక్షులు ముదిగొండ వెంకటేష్ పగిల్ల యాదయ్య, ముదిగొండ శంకరయ్య, బుచ్చయ్య, పగిల్ల అంజయ్య, ముదిగొండ లక్ష్మయ్య, రంగయ్య, రమేష్, జంగయ్య, ఎలుకరాజు స్వామి, తోటకూర నరేష్, లింగస్వామి, పగిల్ల నరేష్, మహేష్, ఉపేందర్, రుద్రారపు లింగస్వామి, రేగు చింతల రంగయ్య, పగిల్ల శేఖర్, కొండయ్య, నర్సింహా, చందులు, జంగయ్య, పగిల్ల శ్రీధర్, శ్రీను, పగిల్ల భాగ్యమ్మ, లావణ్య, ముదిగొండ రేణుక, పగిల్ల సావిత్రమ్మ, ఎలుకరాజు కవిత, ధనమ్మ, యాదమ్మ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో వ్యక్తి మృతి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధ్యాహ్నం ఒకసారి గా మేఘావృతమై ఉరుములు మెరుపులతో వర్షం కురిసిన సందర్భంగా పడిన పిడుగుపాటుకుమధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన గడిపూడి వీరభద్రరావు(55) అనే వ్యక్తి మృతి చెందినాడు. ఈయన తన పొలంలో అరక దున్నిస్తున్న సమయంలో ఒక్కసారిగా పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. అరక దున్నుతున్న వ్యక్తికి పిడుగుపాటు తో ఒళ్ళు మంటలు వచ్చినట్లు అనిపించిన ఎటువంటి ప్రమాదం జరగలేదు అని తెలిసింది. రైతు పొలంలో పనులు చేయిస్తుండగా జరిగిన ఈ సంఘటనతో వీరభద్రరావు కుటుంబంలో విషాదం నెలకొంది.

## 2001 -2002 ఎస్ఎస్సి బ్యాచ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నంత పాఠశాల గద్వాల...



తోటి స్నేహితునికి ఆరోగ్య పరిస్థితులకు ఆర్థిక సహాయం,జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 ((ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 2001 -2002 ఎస్ఎస్సి బ్యాచ్ కు సంబంధించిన జిల్లా పరిషత్ బాలుర ఉన్నంత పాఠశాలలో 10వ తరగతి చదివిన స్నేహితునికి ' ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మహా భాగ్యమని భావించి' ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన కే.మల్లేష్ స్నేహితునికి ఆరోగ్య పరిస్థితుల నిమిత్తం 55,714 /- రూపాయలు అందించిన తోటి మిత్ర బృందం.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం,

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ఆనాడు భూస్వాములకు వ్యతిరేకంగా, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ధీరశాలి , వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి



అన్నారు ఆయన చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ముఖ్యఅతిథిగా చౌటుప్పల పట్టణం లోని బస్టాండ్ ప్రాంగణంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడుతూ కొంగు నడుము చుట్టి దేశ్ ముఖి దొరలని తరిమికొట్టి, తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన బహుజన వీరశాలి శ్రీ చాకలి ఐలమ్మ అని ఇంద్రసేనారెడ్డి అన్నారు,మండల రజక సంఘం ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ ముకుటులోజు దయాకరాచారి, రజక సంఘం నాయకులు బాతరాజు యాదయ్య, అంజయ్య,,పాలమాకుల అశోక్, కానుగు శివ, మలిగే బసవయ్య, తూర్పాటి శంకర్, వర్కల రాము, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు,

# నైజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన మహాయోధురాలుఐలమ్మ



ఆమె ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి %-% ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10 (ప్రజా గొంతుక):తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అజరామరమైన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె ఆశయ సాధనకై కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హైదర్గూడలోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ఐలమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకత్వం" అని అన్నారు.తరువాత, రాజేంద్రనగర్ మున్సిపల్ నిధులతో నిర్మించిన నూతన రజక భవనాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు కలిసి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రజక సంఘం సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు.

## రాజీ మార్గమే -రాజ మార్గం



అందరికి న్యాయం-అందుబాటులో న్యాయంజాతీయ లోక్ అదాలత్ మరియు చెక్ బౌన్స్ కేసుల పరిష్కార ప్రత్యేక లోక్ అదాలత్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి న్యాయవాదులతో మరియు చౌటుప్పల్ ,నారాయణపురం , పోచంపల్లి మరియు చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ వారితో సమావేశం నిర్వహించి చౌటుప్పల్ కోర్టు ప్రాంగణములో కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ బెంచీ 13.09.2025 వరకు ప్రతీరోజు నిర్వహించబడును అని తెలుపుతూ దానికి తగు సూచనలు చేస్తూ దానికి తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని ఆదేశించారు రాజీచేసుకోదగిన అన్ని క్రిమినల్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు, ట్రాఫిక్ చలనా కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఎక్సైజ్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు %డ% కోర్టు వరకు రాకుండా ఉన్న బ్యాంకు, చిట్ ఫండ్, టెలిఫోన్ సంస్థల బాకీ వివాదాలు ప్రి లిటిగేషన్ కేసులుగా మరియు పెండింగులో ఉన్న కేసులును కూడా పరిష్కరించుకోవచ్చును. లోక్ అదాలత్ ద్వారా సత్వర పరిష్కారంతో అప్పీలు లేని తీర్పును పొంది సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చని విజ్ఞప్తి.

# జిల్లా స్థాయి క్రీడలకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్69వ పాఠశాలల క్రీడల సందర్భంగా గురువారం 09.09.2025 రోజున తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్ణయించిన కబడ్డీ ,వాలీబాల్, క్రీడలలో చౌటుప్పల



పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల కు చెందిన విద్యార్థులు హర్షిత్ రెడ్డి జయచంద్ర లు సీనియర్ వాలీబాల్ విభాగంలో నిఖిల్ రెడ్డి సాత్విక్, సీనియర్ కబడ్డీ విభాగంలో, నిరూప్ కుమార్, సాత్విక్ లు జూనియర్ కబడ్డీ విభాగం లో జిల్లాస్థాయికి ఎంపిక కాబడినారని నిర్వాహకులు తెలియజేశారు. చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కాబడిన ఈ విద్యార్థులు తదుపరి నిర్వహించే జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలియజేశారు. విద్యార్థులను, పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు సందీప్ ని పాఠశాల చైర్పర్సన్ శ్రీ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటేశ్వర రావు విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో చూపిన కృషికి గుర్తింపుగా వారిని ఘనంగా సన్మానించి అదే సందర్భంలో కుత్బుల్లాపూర్ హైస్కూల్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించిన బీజేపీ మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చేరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం11 సెప్టెంబర్ 2025

# వీరణారి చాకలి ఐలమ్మ వర్ధంతి

గోశిక కరుణాకర్, గంగాదేవి సైదులు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, దొరలకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో బుధవారం రోజున చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ భూమి, భుక్తి కావాలంటే వెట్టి చాకిరి పోవాలని ఆనాడు దొరలకు వ్యతిరేకంగా కొంగు నడుము చుట్టి, చేతుల కొడవలి పట్టి, దొరలకు, భూస్వాములకు, వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని తీసుకొని, ఈనాడు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల సిపిఎం పార్టీ నాయకులు, బత్తుల దాసు, శ్రీనివాసరెడ్డి, భావండ్లపల్లి స్వామి, తూర్పునూరు మల్లేశా, అంజిరెడ్డి, ఆకుల ధర్మయ్య, చారి, తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పెంపొందించుకొని

# మహిళలు హక్కుల కోసంపోరాడాలి

ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వరు రామేశ్వరిప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి చౌటుప్పల్ ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రయాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పునాదులు వేసింది చిట్యాల ఐలమ్మ ని నిజం నిరంకుశ పాలనలో జాకీర్దారులకు, జమీందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిందని నేటి తరానికి వారి స్ఫూర్తి ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పెంపొందించుకొని మహిళలు హక్కుల కోసం మహిళా సమస్యల పైన పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు దొడ్డి అండాలు, గండికోట అండాలు, గంగమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు





# గుండెటి ఐలయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ వద్ద చాకలి అయిలమ్మ వర్ధంతినీ పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల పోర%శీ% జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ ఫోటోకు పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన ఉద్యమకారుల సంక్షేమం గురించి అడుగులు వేసి ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి మరువలేనిది ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కందులఅశోక్ పటేల్,పల్లపుకొమురయ్య, గాజులశివశంకర్, కాసారపు శ్రీనివాస్ గౌడ్ తొట్లరాజకొమురయ్య, ఆసరి కొమురయ్య, కనుకుంట్ల కనకయ్య,మాకోటిలక్ష్మయ్య, మాడుగుల జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వలిగొండ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక ప్రతినిధి వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం వలిగొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ దొరలను తరిమికొట్టి తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన బహుజన వీర నారి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా నాయక్కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య చిట్టేడి జనార్దన్ రెడ్డి ఉపేందర్ బోస్ మహమ్మద్ రవుఫ్ఫా. వెంకట్ పాపిరెడ్డి గరిసె రవి పలుసం సతీష్. కాసుల వెంకన్న.ప్రవీణ్ చిలుగురి సత్తిరెడ్డి కొండూరు భాస్కర్ బత్తిని సత్యనారాయణ సహదేవ్ సురేందర్ కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అభ్యుదయ చిరంజీవి జన్మదినవేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 10)సూర్యాపేట: మలిదశ తెలంగాణ ఉద్యమ కవి గాయకులు అభ్యుదయ చిరంజీవి జన్మదిన వేడుకలను తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ భవన్ నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ కుమార్ జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ చిరంజీవి కళాకారుడిగా మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో రాష్ట్ర సాధనలో తనవంత కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ నిజమైన ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని శక్తివంచన లేకుండా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అభ్యుదయ చిరంజీవి మాట్లాడుతూ కలను నమ్ముకున్న నాపై అమూల్యమైన ప్రేమను కనపరచినందుకు రాష్ట్ర జిల్లా కళాకారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మల్లెపాక లింగయ్య, సీనియర్ కళాకారులు నందిపాటి సైదులు, ఐతగాని వెంకన్న, దేవయ్య, భానోత్ వెంకన్న, కొండ బుచ్చయ్య, జల్ల సువర్ణ, జయమ్మ, పాముల, కృష్ణయ్య, నెమ్మాది రమణ, కోడిదల లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా చాకలిఐలమ్మ40వవర్ధంతి

గండీడ్ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులుచాకలి ఐలమ్మ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26వ తారీకున ఓరుగంటి మల్లమ్మ సాయిలుకు నాలుగవ సంతానంగా జన్మించింది వీరిది వెనుకబడిన కుటుంబం కుల వృత్తే వారికి జీవనాధారం పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో ఐలమ్మ వివాహం జరిగింది ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు నా ప్రాణం పోయాకే పంట భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటలుగా మలుచుకునే దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతన్న విప్లవన్ని చాకలి ఐలమ్మ మెరిసే విప్లవ ధృవతార దొరల పెత్తనన్ని ఎదిరించిన ధీశాలి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత తెలంగాణ సాయుధ పోరాటానికి దారి చూపిన వీరమాత ఆమె చరిత్ర తెలంగాణకి మరియు దేశానికి గర్వకారణం వారికి భూమి లేకపోవడం వల్ల మల్లంపల్లి కొండలరావు దగ్గర నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకున్నారు వ్యవసాయం చేసుకుంటూ సంతోషంగా జీవిస్తున్న వారి జీవితంలోకి పెత్తందార భూస్వాములు అడుగుపెట్టి వారి పంటలు దోచుకోవడానికి అరాచకం సృష్టించారు దొరలకు వంగి దండాలు పెట్టే రోజులలో శివంగిలా గర్జించింది.ఐలమ్మ ఆమె కొంగు నడుముకు చుడితే దొరతనం తోకముడిచింది ఆమె కొడవలి చేతబడితే పీడిత జనం కదలిలా తరలివచ్చారు ఆడదని అలుసుగా చూసిన కంట్లో నలుసు అయింది ఆమె తెగింపుతోనే వెట్టి చాకిరి ముగింపునకు వచ్చింది చివరకు సెప్టెంబర్ 10, 1985 సంవత్సరంలో చనిపోవడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె. సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి ఆదర్శం.హెచ్ ఆర్ మోహన్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వర్ హెచ్ ఆర్ మోహన్ చాకలి ఐలమ్మ 4వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగినది. అనంతరం హెచ్ఆర్ మోహన్ మాట్లాడుతూ నాటి తెలంగాణ ఉద్యమంలో భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా భూ పోరాటానికి నాంది పలికిన గొప్ప మహోన్నత వ్యక్తి ధైర్యశాలి మన చాకలి ఐలమ్మ. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో ఎంతోమంది రైతుల్లో ధైర్యాన్ని నింపడమే కాకుండా వారి భూమిని ఎవరు అక్రో అక్రమించకుండా ఉండే విధంగా వారిలో గుండె ధైర్యం వినిపినటువంటి గొప్ప వీరవనిత చాకలి ఐలమ్మ అలాంటి వ్యక్తిని తలుచుకోవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు అనంతరం 2002 నుండి చాకలి ఐలమ్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతున్నది





# దళిత జర్నలిస్టులఫోరం 10వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన..

మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. అయిజ పట్టణ పోలీస్ స్టేషన్ ఉత్తనూర్ రోడ్డు నందు బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో బుధవారంన దళిత జర్నలిస్టులఫోరం 10వ రాష్ట్రమహాసభలు 19సెప్టెంబర్2025సంవత్సరంశుక్రవారంనఉదయం11గంటలకురవీంద్రభారతిహైదరాబాద్ లో జరగనున్న నేపథ్యంలో దానికి సంబంధించిన కరపత్రాన్నిఐజమాజీసింగిల్,విండోఅధ్యక్షులుసంకాపురంరాముడుచేతులమీదుగాఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజర్నలిస్టులసమస్యలకొరకుప్రభుత్వంపై పోరాడదామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులఫోరంవ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి ఆర్ శ్రీకాంత్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుమునిస్వామిజర్నలిస్టులుకుర్మన్న,రామకృష్ణతదితరులుపాల్గొన్నారు.

# ఓదెలలో బీజేపీలో భారీ చేరికలు

## కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ నేతలకు షాక్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో బీజేపీ మండల ప్రభారి కొమ్ము తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక కార్యశాల, చేరికల కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, నల్లా మనోహర్రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి సమక్షంలో బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. మండలం నలుమూలల నుండి సుమారు 100 మంది, అందులో 30 మంది మహిళలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కర్ర సంజీవరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బూత్ స్థాయి నుండి కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా నిలబెట్టి గెలిపించడమే లక్ష్యమని, రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మీస అర్జున్రావు, కడారి అశోక్రావు, కూనరాపు రేణుక దేవి, నిర్మలతో పాటు సీనియర్ నాయకులు, యువ మోర్చా నాయకులు, 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు










# ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం. కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బసప్ప.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో గురుపుజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినారు.మొదట అధ్యాపక బృందంతో సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బసప్ప మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకంలో పాఠాలే కాదు,తమ నిత్య జీవితంలో నేర్వాల్సిన గుణపాఠాలు కూడా నేర్చుకోవాలంటే గురువు వద్దకు తప్పకుండ చేరాలని అన్నారు.ఏ వృత్తికి లేని ఇతివృత్తం ఉపాధ్యాయ రంగానిదని కొనియాడారు.ఏ వ్యక్తికి లేని శిష్యకోటి పరివృత్తం కేవలం ఉపాధ్యాయునికి మాత్రమే సొంతమైనదని తెలిపారు.ఈ లోకంలో తండ్రీకొడుకుల సంబంధం, అట్లాగే భార్యా భర్తల,తల్లీ కొడుకుల సంబంధం వలె గురు శిష్య సంబంధం కూడా స్థిరమైనది,పవిత్రమైనదని పేర్కొన్నారు.గురువు శిష్యునికి విద్యాబుద్ధులను నేర్పించడమే కాకుండా అతడు తనను మించిపోయేంతగా అభివృద్ధి చెందాలని కోరుకుంటారు.తన శిష్యులు ఆకాశమే హద్దుగా ఎదగాలని,చివరకు తాను కూడా శిష్యుని చేతిలో పరాజయం పొందేంతగా శిష్యుని శ్రేయస్సును గురువులు ఎల్లప్పుడూ కోరుకుంటారు గురువులని అన్నారు.అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండి పాఠశాలకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# త్రిబుల్ ఆర్ రోడ్డు మాకువద్దు, మా భూములు మాకు కావాలి: సిపిఎం పార్టీ

## జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య మర్రిగూడ: త్రిబుల్ ఆర్ రోడ్డు మాకు వద్దు మా భూములు మాకు కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గట్టుప్పల మండల కేంద్రంలో త్రిబుల్ ఆర్ రోడ్డు వద్దు అని మా భూములు మాకు కావాలని కోరుతూ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మండల తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్రిబుల్ ఆర్ రోడ్ వల్ల సారవంతమైన భూములు రైతులు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ త్రిబుల్ ఆర్ రోడ్ వేస్తే, భూమికి భూమి ఇవ్వాలని, ఓపెన్ వాల్యూవేషన్ మీద నాలుగు రెట్లు పెంచి ఇవ్వాలని ఆయన అన్నారు. ఇతర జిల్లాల్లో మహబూబ్ నగర్, కల్వకుర్తి ప్రాంతాలలో రైతులకు ఎకరానికి 80 నుండి 90 లక్షల దాకా కొంతమంది రైతులకు ఇచ్చారని, మరికొందరికి కోటి రూపాయల వరకు కూడా ఇచ్చారని ఆ రకంగా త్రిబుల్ ఆర్ రోడ్ వల్ల రైతులకు భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు తెలవకుండా అలైన్మెంట్ రూపొందించిన అలైన్మెంట్ రద్దు చేయాలని, నామాపురం, తేరటుపల్లి, వెల్మకన్నె రైతుల ఆమోదం లేకుండా అలైన్మెంట్ రూపొందించడం సరైనది కాదు అని ఆయన అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట నరసింహ సిపిఎం నాయకులు కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, అచ్చిన శ్రీనివాస్, పగిళ్ల శ్రీనివాస్,, వల్లూరి శ్రీశైలం, బిఆర్ఎస్ పార్టీ గట్టుపల మండల అధ్యక్షులు టి. శంకర్,ఇడెం కైలాసం,బిఆర్ ఎస్ నాయకులుబాలం శ్రీను, అయిత రాజు హనుమంతు,సిపిఎం నాయకులు బండ లింగయ్య, పగిళ్లనరసింహ, విశ్వనాథ చారి, పెద్దగాని నరసింహ, హనుమంతు, పగిళ్ల శంకర్, శాయిబాబా, శంకర్, హరి, నరేష్, చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.






# చిట్యాల ఐలమ్మ 40 వ,వర్ధంతి

## వేడుకల్లో పాల్గొన్న, సిపిఎం నాయకులు.

సత్తుపల్లి సెప్టెంబర్ 10, ప్రజా గొంతుక న్యూస్: సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ,సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు స్థానిక ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు అనంతరం సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమం సందర్భంగా%జ% ఆయన మాట్లాడుతూ నాటి రజాకార్లు భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె పోరాట పట్టిమ చూపించారు అని రైతాంగాన్ని కూడగట్టి తమ భూములు చేసుకున్న సేద్య ఫలాలను తమకే దక్కాలని భూస్వాముల ఆగడాలు ఇక చెల్లవని రైతాంగం సమీకరించి సాయుధ పోరాటానికి ఊపిరి, అన్ని అన్నారు. చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు ఎందరికో ఆదర్శనీయమ కొనియాడారు నిజాం దౌర్జన్యాలకు పరాకాష్టకు చేరటం వల్ల తెలంగాణ సాయుధ పోరాటం ఆవిర్భవించింది అన్నారు, దేశ స్వతంత్ర పోరాటంలో నిజాం పై పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదన్నారు.తెలంగాణ చరిత్రను అమరుల త్యాగాలను చదవాలని సూచించారు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వీరులు త్యాగాన్ని వృధా కానివ్వమని వారి ఆశయ సాధన కోసం సిపిఎం పార్టీ పనిచేస్తుందని భవిష్యత్తు ఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రావుల రాజబాబు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కోలికపోగు సర్వేశ్వరరావు, మోరంపూడి వెంకట్రావు, భాస్కర్, రాము నల్లగట్ల, వెంకటేశ్వరావు, జిలాని ,సైదా , మీరాజ్, శివ వలి, జిలాని, రామకృష్ణ వెంకన్న, శివ,శ్రీనివాసరావు బడే మియా, నభి, కుమారి, పుష్పవల్లి, రజిని మరియు తదితరులు పాల్గొన్నారు.

# మండలంను అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే రోహిత్ రావ్

ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 10)పాపన్నపేట మండలంను అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల లబ్ధి దారులకు 66 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. మీ అందరి తరపున కష్టపడి పనిచేసే బాధ్యత తనదన్నారు. తహశీల్దార్ సతీశ్ కుమార్, ఎంపీడీఓ విష్ణు వర్ధన్, పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి మాజీ కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా నరేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, ఎండి చోటు కాజా మియా, భరత్ గౌడ్, కుమ్మరి విట్టల్, ఎండి కలి%శీ% తదితరులు పాల్గొన్నారు.





# చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా

## మారాలి కిచ్చన్న లక్ష్మారెడ్డి

భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ వీరస్ఫూర్తి మరవరాదు. నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:)భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటి తరంలోని మహిళలు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న లక్ష్మారెడ్డి సూచించారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ:-వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిది.నిస్వార్ధంగా ప్రజల కోసం కష్టపడ్డ నాయకులను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి,పూన్న గణేష్ నేత,చిలుక ఉపేందర్ రెడ్డి,గట్ల రవీంద్ర,సురేందర్ కుమార్ (సురేష్),బొడ్డుపల్లి మహేందర్,పగడాల ఎల్లయ్య,పగడాల శ్రీశైలం,అంజి,డల్లి తదితర రాష్ట్ర,జిల్లా,డివిజన్ నాయకులు,మహిళా నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు




# ఐద్వా ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి.

సత్తుపల్లి, సెప్టెంబర్ 10, ప్రజా గొంతుక న్యూస్: తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు. మహిళలకు స్ఫూర్తినిచ్చిన దీరవనిత చిట్యాల ఐలమ్మ 40 వర్ధంతి సభ, అఖిలభారత మహిళా సంఘం ఐద్వా సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో, కాకర్లపల్లి గ్రామంలో ఆంగోతి చిట్టెమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో: ఐద్వా మండల కమిటీ సభ్యులు వేపులపాటి పుష్పావతి, బండి సత్యవతి, కిష్ట లక్ష్మి, చల్లపల్లి వెంకటలక్ష్మి, రాజేశ్వరి, పరిదా, సామ్రాజ్యం, కుమారి, రాజ్యం, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ పనిముట్లు

భీమారం సెప్టెంబర్ 11 ప్రజాగొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి :వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా సబ్సిడీపై పనిముట్లు భీమారం మండలానికి మొత్తం 129 యూనిట్లు మంజూరు అయ్యాయి.ఇందులో భాగంగా,బ్యాటరీ పంపులు - 96, తైవాన్ పంపులు -17, రోటవేటర్ -6, (ట్రాక్టర్ ) సీడ్/ ఫెర్టిలైజర్ డ్రిల్ -1,(ట్రాక్టర్) నాగళ్ళు(కల్టివేటర్, మౌల్డ్ గోల్డ్ ప్లవ్ ) -6, పవర్ విడర్ - 1,బ్రష్ కట్టర్ -1,పవర్ టిల్లర్స్ - 1 అందుబాటులో ఉన్నాయి ఆసక్తి గల రైతులు ఈనెల 12 లోగా పట్టాదారు పుస్తకం, ఆధార్ కార్డు ,బ్యాంక్ అకౌంట్,దరఖాస్తు ఫారం మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటోట్రాక్టర్ %=జ% జిరాక్స్ తో దరఖాస్తు చేసుకోవాలని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరని భీమారం మండల వ్యవసాయ అధికారి అత్తే. సుధాకర్ తెలియజేసారు.








# ‘గుండాల మండల ఉపాధ్యాయులకుసన్మానం’

భద్రాద్రి/గుండాల/ప్రజా గొంతుక న్యూస్: గుండాల మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం పురస్కరించుకొని సన్మాన కార్యక్రమాన్ని స్థానిక మండల కేంద్రం జడ్పీహెచ్ఎస్ గుండాల నందు ఘనంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారిని పార్వతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా బాలాజీ, రామ తులసి, రాజేశ్వరి, సీతారాములు, లక్ష్మణ్, రఘుపతి లకు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, గుండాల మండలం జేఏసీ కన్వీనర్ వీరస్వామి, కో కన్వీనర్ రూప్ సింగ్, జేఏసీ సభ్యులు, పిఆర్టియు టిఎస్ జిల్లా కార్యదర్శి భాస్కర్ రాష్ట్ర బాధ్యులు కర్ణ, ప్రసాద్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు బాలస్వామి, ఏటీఆఫ్ మండల బాధ్యులు కృష్ణ, వివిధ సంఘాల బాధ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ ఏకం

## కండి .. ఇబ్రహీం శేఖర్

మేడ్చల్ జిల్లాప్రజా గొంతుక ప్రతినిధి బహుజన్ సమాజ్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముఖ్యనాయకుల సమావేశం ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ (నోవా బంకెట్ హాల్) లో జిల్లా అధ్యక్షులు బానోత్ రవీందర్ నాయక్, ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్,మాట్లాడుతూ. దేశనికి స్వాతంత్రం వచ్చి 79, సంవత్సరాలు పూర్తయిన సరియైన ఉచిత విద్య, అందించడం లో ప్రభుత్వం పాఠశాలలో బాత్రూంలు, ఏర్పాటు చేయడం లో విఫలమైందని ఉచిత వైద్యం, అందించడంలో నిర్లక్ష్యం వహించడం దారుణమని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అందుకే బహుజన రాజ్యం వస్తే ఇవన్నీ కూడా మనం సాధించికోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ స్టేట్ కో- ఆర్డినేటర్ దగిల్ల దయానంద్ రావు,రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోయిని చంద్రశేఖర్ ,రాష్ట్ర కార్యదర్శి శీలం అనిత రెడ్డి, జిల్లా ఇంచార్జ్ గౌడ సుదర్శన్, రాగిరి జ్ఞానేశ్వర్, జిల్లా కోశాధికారి మల్లేశం, జిల్లా కార్యదర్శి సుక్కా దయానంద్, జిల్లా ఈ సి నెంబర్ ఎస్కే వలి, జిల్లా ఈ సి మెంబర్ ఇలాఖత్, జిల్లా బీవీఎఫ్ గ్యార గోవర్దన్, ఉప్పల్ నియోజక వర్గం ఇంచార్జి కొండ అప్పారావు, ఉప్పల్ నియోజక వర్గం అధ్యక్షులు మింద్రల నర్సింగరావు, సీనియర్ నాయకులు రాజయ్య, మేడ్చల్ నియోజక వర్గం ఇంచార్జ్ విజయ్ రాజ్,మేడ్చల్ నియోజక వర్గం అధ్యక్షులు చీరాల జంగయ్య, యాకస్వామి, సుప్రియ,మేడిపల్లి మండల్ అధ్యక్షులు బొట్ల విజయ్,మల్కాజ్గిరి నియోజక వర్గం అధ్యక్షులు గౌతమ్ రాజు, పీర్జాదిగూడ అధ్యక్షులు శ్రీనివాస్, చిలుక నగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌పేట్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:)మహేశ్వరం మండలం అమీర్‌పేట్ మహేశ్వరం గ్రామంలో తెలంగాణ ఉద్యమ దీక్షకు నాంది పలికిన, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుల్లూరి రాజుతో పాటు అమీర్‌పేట్ గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ బస్వా శ్రీశైలం గౌడ్,మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వా యాదయ్య,చెనయ్య,సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి యాదయ్య,మాజీ వాడు సభ్యులు బసవ యాదయ్య,మండల కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షులు నిగోలా బాలరాజ్,మాజీ వార్డు సభ్యులు బ్యాగరి రాజు పాల్గొన్నారు.గ్రామంలోని వివిధ కుల సంఘాల పెద్దలు,రజక సంఘం అధ్యక్షులు చాకలి చెన్నయ్యతో పాటు చాకలి సత్తయ్య,చాకలి రామచంద్రి,చాకలి బిక్షపతి,చాకలి శ్రీను,చాకలి మహేష్,చాకలి రవి,చాకలి అనిల్ కుమార్,చాకలి బాలకృష్ణ,చాకలి సామయ్య,చాకలి జంగయ్య,చాకలి ప్రభు,చాకలి మహేష్,చాకలి అంజయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఐలమ్మని స్మరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు గెలుచుకున్న తుమ్మలూరు ఉపాధ్యాయురాలు జ్యోష్ణ.

(ప్రజాగొంతుక ప్రతినిది మహేశ్వరం సెప్టెంబర్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రాథమిక పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయురాలు జ్యోష్ణ జిల్లా స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డు అందుకున్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తూ,నేటి బాలలే రేపటి పౌరులు అన్న ఆత్మవిశ్వాసంతో విద్య బుద్దులు అందిస్తూ,ప్రతి విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంపు,విద్యార్థుల సంఖ్య పెంపు కోసం గ్రామ పూర్వ విద్యార్థుల మద్దతుతో,మన ఊరు %-% మన బడి కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం వంటి పనులు చేస్తున్నారు.ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్ స్ఫూర్తిదాయక నాయకత్వంలో,అన్ని రకాల మౌలిక సదుపాయాలు,విద్యాసమాగ్రి జ్యోష్ణ టీచర్ భాగస్వామ్యం ఉంది.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, సహచర ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు జ్యోష్ణ కి అభినందనలు తెలిపారు.



## కొలనూరు గ్రామంలో ఫర్టిలైజర్ గోదామును ప్రారంభం.

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొత్కపల్లి వారి ఆధ్వర్యంలో బుధవారం ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ఫర్టిలైజర్ గోదామును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,కొలనూరు గ్రామంలో ఫర్టిలైజర్ గోదామును ప్రారంభించుకోవడం జరిగిందని అలాగే రైతులకు యూరియా అందడం లేదని బిఆర్ఎస్ నాయకులు చెప్పులు లైన్ లో పెడుతూ రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఆ పార్టీ నాయకులకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతులకు యూరియా అందించాలని అన్నారు. బిజెపి 8 మంది ఎంపి లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో కొట్లాడి రాష్ట్ర రైతంగానికి యూరియాను అందించాలని కోరారు అలాగే రైతులకు విజ్ఞప్తి పంటలకు నానో యూరియా వాడితే మంచి ఫలితం ఉంటుందని పేర్కొన్నారు. నానో యూరియా వల్ల మొక్కలపై పిచికారీ చెయ్యడం వల్ల చీడ పురుగులు వివరించవచ్చని అన్నారు స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,గోపు నారాయణ రెడ్డి,ఢిల్లీ శంకర్,బైరి రవి,మల్లన్న,జై పాల్ రెడ్డి,గుండేటి ఐలయ్య , సింగిల్,మార్కెట్ డైరెక్టర్లు మరియు రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికిన చాకలి ఐలమ్మ పోరాటాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.





## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కి ఘన నివాళులర్పించిన

తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు లాల్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్నారాయణఖేడ నియోజకవర్గం లోని కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ ఎమ్మార్పీఎస్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన తడ్కల్ క్లస్టర్ అధ్యక్షుడు లాల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆమె భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరీ నుండి విముక్తి కై భూస్వాములు దొరలపై ఎర్రజెండా చేత బుని తిరగబడ్డ విప్లవ కణికం వీర తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మలగా ప్రతి ఆడబిడ్డ ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలుగా తెగువ ధైర్యం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తడ్కల్ క్లస్టర్ కోశాధికారి ఎర్రోళ్ల డేవిడ్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజి మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలుక గంగారం మాదిగ, సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు సల్మాన్ మాదిగ, సాయిలు మాదిగ,రాజకుమార్ మాదిగ, ఘనపూర్ సాయిలు మాదిగ , చిలుక. రాములు మాదిగ, మోజేష్ మాదిగ, కిరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదో వార్డులో వీధి స్తంభాలకు ఎల్ఈడి లైట్స్

ఫోటో రైట్ ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు చేయించిన బిజెపి పట్టణ కార్యదర్శి శివవనపర్తి జిల్లా (ప్రజాగొంతుక) సెప్టెంబర్ 10వనపర్తి పట్టణంలోని 8. వార్డులో కొద్దిరోజులుగా జంక్షనులకు సంబంధించిన. సీసీ రోడ్ల.పక్కన వీధి స్తంభాల. ఎల్ఈడి లైట్స్.కాలిపోవడం జరిగింది.. ఇట్టి విషయాన్ని విలేకర్ కాలనీ బుడగజంగాల కాలనీ కాలనీవాసుల దగ్గర సమాచారం. తెలుసుకున్న. బిజెపి పట్టణ వార్డు ఇన్చార్జ్. కడమంచి శివ. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా వెంటనే మున్సిపల్ అధికారులు కరెంటు హెల్పర్లని 8వ వార్డు కాలనీకి పంపించి వెంటనే ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పట్టణ కార్యదర్శి కడ మంచి శివ మాట్లాడుతూ వనపర్తి పట్టణ కేంద్రంలోని 33 వార్డులలో ప్రతి కాలనీలో కరెంటు స్తంభాలకు ఎల్ఈడి లైట్లు తాగునీరు డ్రైనేజీ మురికి చెట్లు కంపచెట్లను ప్రతి సమస్యలు వార్డులలో ఉందని అదేవిధంగా బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేకటువంటి కేంద్ర నిధుల ద్వారా ఏర్పాటు చేస్తుందని మున్సిపల్ అధికారులు వినియోగించుకోవాలని ఆయన అన్నారు





## చిన్నారులను ఆశీర్వదించిన గాలి కొండలు(రమేష్ బాబు)గౌడ్.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడుగుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన రావుల పరమేష్ గౌడ్- గౌతమి దంపతుల కుమార్తెలు మహిత,నీహారిక ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం బుధవారం దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ మహోత్సవానికి గుర్రంపోడు మండల కాంగ్రెస్ నాయకులు గాలి కొండలు( రమేష్ బాబు) గౌడ్ హాజరై మహిత,నీహారికలను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రావుల బిక్షం గౌడ్, రావుల శంకర్ గౌడ్,రావుల కళ్యాణ్ గౌడ్,రావుల శ్రీనివాస్ గౌడ్,వడ్డెగోని శ్రీశైలం గౌడ్,వడ్డెగోని రాంబాబు గౌడ్,వడ్డె గోని సైదులు గౌడ్,పందుల మల్లయ్య గౌడ్,పందుల వెంకట్ గౌడ్,సముద్రాల దైవాదీనం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు.తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని గుర్రంపోడ్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మది కీలక పాత్ర పోషించిందని,భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మది కీలక పాత్ర అని అన్నారు.ఆమె త్యాగం చిరస్మరణీయమైనదని వారు తెలిపారు.చాకలి ఐలమ్మ స్ఫూర్తిని పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పగిల్ల లాలయ్య, పోలేపల్లి నరసింహ,పోలేపల్లి యాదయ్య,పోలేపల్లి లాలయ్య,పోలేపల్లిసైదులు, పోలేపల్లి రవి, పగిళ్ల శీను,పోలేపల్లి రమేష్, ముష్టిపల్లి లింగస్వామి, పోలేపల్లి నరేష్, పోలేపల్లి ప్రశాంత్, పోలేపల్లి శేఖర్, పోలేపల్లి నాగరాజు, దుర్గారావు, మహేష్, అయితరాజు నాగరాజు, పోలేపల్లి అంజయ్య, గ్రామ యువకులు రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ రూల్స్...

ట్రాఫిక్ రూల్స్ ఎస్సై బాలచంద్రుడు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాహనదారులను ట్రాఫిక్ రూల్స్ పైన.. ఎస్సై కొన్ని సూచనలు డ్రింకింగ్ డ్రైవింగ్ నెంబర్ ప్లేట్ డ్రైవింగ్ లైసెన్స్ త్రిబుల్ రైడింగ్ ఇవన్నీ ప్రతి ఒక్క వాహనదారునికి తప్పనిసరి ఉండాలని ఆయన అన్నారు. లేని యెడల తక్షణమే వాహనాలను సీల్ చేయడం జరుగుతుంది.. ప్రజల క్షేమమే మా అభివృద్ధి మా జయం.. అని వాహనదారులకు నేడు అవగాహన కల్పించారు.



## భూమి కోసం,భుక్తి కోసం,విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ బి.దత్తు నాయక్

సీఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో.... (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:)మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ మాట్లాడుతూ:-చాకలి ఐలమ్మ ఒకే వర్గానికే చెందిన నాయకురాలు కాదని,అన్ని వర్గాల ప్రజలకు ఆమె స్ఫూర్తినిచ్చిన పోరాట యోధురాలని గుర్తు చేశారు.నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు,ఫ్యూడల్ ప్రభువుల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె త్యాగం భారతదేశానికే గర్వకారణమైందని ఆయన అన్నారు.నేటి తరానికి ఆ పోరాట చరిత్ర తెలియజేయడం కమ్యూనిస్టుల బాధ్యత అని,అయితే బీజేపీ నాయకులు ఆ పోరాటాన్ని వక్రీకరించేందుకు కుట్రలు చేస్తున్నారని దత్తు నాయక్ విమర్శించారు.తెలంగాణ వీలీనంపై సంబంధం లేని నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యాదయ్య,మునగపాటి నవీన్,అంబయ్య,నందం కాకి,ఈశ్వర్ కుమార్,సురేష్,కృష్ణరాజు తదితర రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్లు పనితీరు మెరుగు కాకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హెచ్చరించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు నిబంధనల ప్రకారం పనిచేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ లను ఆదేశించారు. క్షేత్రస్థాయి తనిఖీల సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పనితీరు పై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు కలెక్టర్ స్పష్టం చేస్తూ నిర్లక్ష్యంగా పనిచేస్తున్న సూపర్వైజర్ల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని, ప్రతి అంగన్వాడి కేంద్రంలో కనీసం 15 మంది పిల్లలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పాలు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలు సరిగ్గా స్టోర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో పాడైన ఆహార పదార్థాలు పిల్లలకు లేదా గర్భిణీ మహిళలకు ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గత 10 నెలలుగా అంగన్వాడి కేంద్రాల నిర్వహణపై పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులలో మార్పు రావడం లేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సక్రమంగా పనిచేయాలని ఉద్దేశం ఉంటే పెద్దపల్లి జిల్లాలో కొనసాగాలని లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని కలెక్టర్ సూపర్వైజర్లకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఇకనైనా మార్పు రాని పక్షంలో సంబంధిత సూపర్ వైజర్ల పై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్ల పనితీరు మెరుగు పరిచేలా సిడిపిఓ రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాల స్థితిగతులను పరిశీలిస్తే అధికారులు జిల్లా కేంద్రం నుంచి పర్యవేక్షిస్తున్నారని తెలుస్తుందని, ఈ పద్దతి మారాలని సూపర్వైజర్ స్థాయిలో పర్యవేక్షణ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతివారం అంగన్వాడీ టీచర్ల సూపర్వైజర్ల పని తీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపిఓ లు అలేఖ్య , పుష్ప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జౌళి కార్మికులకు సమస్యల పరిష్కారానికికృషిచేస్తా.మంత్రి.వివేక్



ప్రజా గొంతుక న్యూస్/ సిరిసిల్ల/రిపోర్టర్ నూక రాందాసు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్మిక, ఉపాధి శిక్షణ, భూగర్భ గనుల శాఖ మంత్రి. వివేక్ వెంకటస్వామి పర్యటన చేశారు. అంబేద్కర్ విగ్రహం నుండి లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ,సిరిసిల్ల జౌళి కార్మికులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కోసం కాక స్ఫూర్తితో పోరాడిన రోజులను గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల సమస్యలు పక్కనపెట్టి కుటుంబం కోసం మాత్రమే పని చేశారని విమర్శించారు. సిరిసిల్లలో సాండ్ మాఫియా వల్ల దళితులు ప్రాణాలు కోల్పోయిన దాన్ని గుర్తుచేశారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అందిస్తున్నామని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి కష్టపడి పథకాలను కొనసాగిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేస్తామని, వచ్చే రెండేళ్లలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ అవుతాయని హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నీళ్ల బొట్టు కూడా ఉపయోగం లేదని, కేటీఆర్ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని వ్యాఖ్యానించారు. కవిత స్వయంగా అవినీతి విషయాన్ని బయటపెట్టినా, కేటీఆర్ సమాధానం చెప్పలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి రాగుల రాములు, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై సమావేశం నిర్వహించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గోదావరి పుష్కరాల ఏర్పాట్ల సన్నద్ధత పై అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 2027 సంవత్సరంలో జరిగే గోదావరి పుష్కరాలను పెద్దపల్లి జిల్లా పరిధిలో ఘనంగా చేసేందుకు పక్కా కార్యాచరణ తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో గోదావరి నది పుణ్య స్నానాలు ఎక్కడ జరుగుతాయి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్నాన ఘాట్ ల సంఖ్య, నూతనంగా స్నాన ఘాట్ నిర్మాణ ప్రతిపాదనల తయారీ అంశాల పై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. గతంలో పెద్దపెల్లి జిల్లాలో సుందిళ్ల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సమ్మక్క సారలమ్మ జాతర గోదావరిఖని, మంథని గౌతమేశ్వర ఆలయం, సమ్మక్క సారలమ్మ జాతర గోలివాడ ,ప్రాంతాలలో స్నానాల ఘాట్లతో పుష్కర స్నానాలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. గోలివాడ స్నానాల ఘాట్ దెబ్బతిన్నందున నూతన ఘాట్ నిర్మాణం, గౌతమేశ్వర ఆలయం వద్ద ప్రస్తుతం ఉన్న స్నానాల ఘాట్ కు అదనంగా మరో ఘాట్ సురబండేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. గత పుష్కరాల సమయంలో వచ్చిన భక్తుల సంఖ్య, పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో ఎంత మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారో అంచనా వేస్తూ దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, గోదావరిఖని ఏసిపి రమేష్, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా మహిళలు వీరవనితలుగా మారాలి

ఆర్కేపురం డివిజన్ లో పోరాట యోధురాలికి కెఎల్ఆర్ నివాళి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండలంలో కిచ్చన్న మాట్లాడుతూ.... భూమి కోసం, భుక్తి కోసం... విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా నేటితరం మహిళలు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. ఇవాళ చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆర్కేపురం డివిజన్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వీరవనిత ఐలమ్మ స్ఫూర్తి మరవలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి, పెద్దవూర సైదులు, మార్కెట్ కమిటీ సభ్యులు సహా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ,డిజిటల్ బోధన గురువుకు ప్రత్యామ్నాయం కాదు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి.




(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:10:: మద్దూరు న్యూస్::కృత్రిమ మేధ, డిజిటల్ బోధన గురువులకు ప్రత్యామ్నాయం కాదని, సమాజంలో గురువు స్థానాన్ని ఎవరు భర్తీ చేయలేరని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి గారు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల విద్యాధికారి మీనాంజనేయులు అధ్యక్షత వహించగ, ఏర్పాటు చేసిన మండల స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమంలో, వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో గురువు విలువ వెలకట్టలేనిదని, నేటి సమాజంలో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యా బోధన జరుగుతుందని, ఉపాధ్యాయులందరు కూడా అంకితభావంతో పనిచేసి, మంచి ఫలితాలు రాబట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ విద్యాధికారిగా నేను ఎంపిక అవడం, అది మీ అందరి కృషి వల్లనే సాధ్యమైందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్య బోధనలో నిరంతరం మార్పులు వస్తున్నాయని, ఎన్ని మార్పులు వచ్చిన, కృత్రిమ మీద డిజిటల్ లెర్నింగ్ వంటి వాటి వల్ల గురువు స్థానాన్ని భర్తీ చేయలేమని, గురువు విద్యతో పాటు విలువలు కూడా నేర్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర ఉత్తమ జిల్లా విద్యాధికారిగా ఎంపికైన శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల విద్యాధికారి శ్రీ వరదరాజులు, సన్మానం పొందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# -వీరనారి చాకలి ఐలమ్మ...

భూమి భుక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో చూపిన పోరాటపటిమస్ఫూర్తిదాయకమని.. గద్వాల పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కౌసర్ బేగ్,జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 ( ప్రజా గొంతుక ): గద్వాల పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కౌసర్బేట్ మాట్లాడుతూ..చాకలి ఐలమ్మ సంఘ సేవకురా లుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజ హితం కొరకు పోరాడిన మహనీ యుల స్ఫూర్తి,వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. భూమి కొరకు,భుక్తి కొరకు,వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు,రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియా డారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగా ణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గద్వాల పట్టణ 29,వ వార్డ్ మైనార్టీ సెల్ అధ్యక్షులు కౌసర్ బెడ్ అన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

గండీడ్ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులుచాకలి ఐలమ్మ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26వ తారీకున ఓరుగంటి మల్లమ్మ సాయిలుకు నాలుగవ సంతానంగా జన్మించింది వీరిది వెనుకబడిన కుటుంబం కుల వృత్తే వారికి జీవనాధారం పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో ఐలమ్మ వివాహం జరిగింది ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు నా ప్రాణం పోయాకే పంట భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటలుగా మలుచుకునే దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతన్న విప్లవన్ని చాకలి ఐలమ్మ మెరిసే విప్లవ దృవతార దొరల పెత్తనన్ని ఎదిరించిన ధీశాలి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత తెలంగాణ సాయుధ పోరాటానికి దారి చూపిన వీరమాత ఆమె చరిత్ర తెలంగాణకి మరియు దేశానికి గర్వకారణం వారికి భూమి లేకపోవడం వల్ల మల్లంపల్లి కొండలరావు దగ్గర నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకున్నారు వ్యవసాయం చేసుకుంటూ సంతోషంగా జీవిస్తున్న వారి జీవితంలోకి పెత్తందార భూస్వాములు అడుగుపెట్టి వారి పంటలు దోచుకోవడానికి అరాచకం సృష్టించారు దొరలకు వంగి దండాలు పెట్టే రోజులలో శివంగిలా గర్జించింది. ఐలమ్మ ఆమె కొంగు నడుముకు చుడితే దొరతనం తోకముడిచింది ఆమె కొడవలి చేతబడితే పీడిత జనం కదలిలా తరలివచ్చారు ఆడదని అలుసుగా చూసిన కంట్లో నలుసు అయింది ఆమె తెగింపుతోనే వెట్టి చాకిరి ముగింపునకు వచ్చింది చివరకు సెప్టెంబర్ 10, 1985 సంవత్సరంలో చనిపోవడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కె. సికిందర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# నేడే జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా

## నిర్వహణ... జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సెప్టెంబర్ 11న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మండల స్థాయిలో జరిగిన టీ.ఎల్.ఎం మేళాలో ప్రతిభ కనబరిచిన 10 మంది ఉపాధ్యాయులు (ప్రతి మండలానికి 10 మంది) జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 140 మంది ఉపాధ్యాయులు జిల్లా స్థాయి టీ.ఎల్.ఎం మేళ లో పాల్గొనాలని, జిల్లా స్థాయిలో 8 టీ.ఎల్.ఎం లను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో ఎంపికైన ప్రతి ఉపాధ్యాయులు ఒక టీ.ఎల్.ఎం ను మాత్రమే ప్రదర్శనకు తీసుకు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక వీర వనిత చాకలి ఐలమ్మ..

– అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుస్తుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించా లని తెలిపారు. ప్రజలు గురవుతున్న ఇబ్బందులకు వ్యతిరేకంగా, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, బి.సి., కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:10 అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనలక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత రజాకార్ల భూస్వాముల గుండెల్లో గుబులు పుట్టించిన దీరవనిత చిట్యాల చాకలి ఐలమ్మ అని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు తంగిరాల సైదమ్మ షహారబాను తులసి సత్యమ్మ పూలమ్మ ఐద్వా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు



## మరణానంతరం కూడా ఉపయోగపడటం

# అభినందించదగ్గ విషయం

సీనియర్ జర్నలిస్ట్ బంటు కృష్ణ కుటుంబానికి పరామర్శమాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డిప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్10) సూర్యాపేట: జీవించి ఉన్న కాలంలోనే కాకుండా మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడటం అనేది చాలా గొప్ప విషయమని, ప్రతివారు అభినందించే పరిణామమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది డాక్టర్ బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ ఇటీవల మరణించిన సందర్భంగా బుధవారం బంటు కృష్ణ స్వగృహంలో కృష్ణతోపాటు ఆయన కుటుంబాన్ని జగదీష్ రెడ్డి పరామర్శించారు. బంటు బుచ్చమ్మ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కాలక్రమంలో మానవుని మనస్తత్వంలో వస్తున్న మార్పుల ప్రకారం అనేకమంది ఇటీవల తమ కుటుంబ సభ్యులు మరణిస్తే మెడికల్ కళాశాలలకు ఇవ్వడం హర్షణీయం అన్నారు. బంటు బుచ్చమ్మ కు చదువు లేకపోయినప్పటికీ ముందుచూపుతో, ఒక ప్రగతికరమైన ఆలోచనతో తన కుటుంబ సభ్యులకు చెప్పి వైద్య విద్యార్థుల పరిశోధనలకు తన భౌతిక కాయాన్ని అందించేలా చేయడం సమాజంలో మార్పుకు సంకేతం అన్నారు. దేశవ్యాప్తంగా మెడికల్ కళాశాలలో పరిశోధన కోసం మృతదేహాల కొరత ఉందని, మానవత్వంతో, చైతన్య స్ఫూర్తితో, ప్రగతికరమైన భావాలతో ఆలోచించేవారు మెడికల్ కళాశాలలకు మృతదేహాలు అందించి మరణానంతరం కూడా తమ శరీరం ఉపయోగపడాలనుకోవటం ప్రశంసించదగ్గ విషయం అన్నారు. తాను, తన భర్త సైదులు చదువుకోకపోయినప్పటికీ తమ కొడుకును డాక్టరేట్ తో పాటు గోల్డ్ మెడల్ సాధించేలా చదివించడం వారి కష్టానికి సార్ధకత లభించింది అన్నారు. ఇంకా జగదీశ్ రెడ్డి వెంట బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, లింగమంతుల గట్టు మాజీ చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, అనంతుల విజయ్, దేశోజు నాని, పర్వతం భరత్, మహంకాళి శివ, పిచ్చయ్య తదితరులు ఉన్నారు.



# నవయుగ యూత్ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కి ఘన నివాళి

తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ సాయుధ పోరాటాల యోధుడికి ఘన నివాళి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 10:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని కందుకూరు నవయుగ యూత్ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కి ఘన నివాళులు అర్పించడం జరిగింది తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ సాయుధ పోరాటాల యోధుడు భూమికోసం భుక్తి కోసం ప్రజలను ఏకం చేసిన ఆశాజ్యోతి అత్యధిక మెజారిటీతో గెలిచిన మొదటి మాజీ నల్లగొండ పార్లమెంటు సభ్యులు రావి నారాయణరెడ్డి కి 34 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన నవయుగ యూత్ సభ్యులు రాజు, చెన్నయ్య విష్ణు శ్రీకాంత్ గిరి మనోహర్ అనిల్ రాకేష్ పాండు బాలరాజ్ నవీన్ నరేష్ కృష్ణ ప్రవీణ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఓదెల కొమెర ఎల్లమ్మ గుడి వద్ద ఆర్టీసీ బస్సులకు మార్గం ఇబ్బందులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కొమెర గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో ఆర్టీసీ బస్సులకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రధాన రహదారిలో ఒకవైపు విగ్రహం, మరోవైపు జెండా గద్దె నిర్మించిన కారణంగా బస్సులు మలుపు తిప్పడం అత్యంత కష్టసాధ్యమైంది. ఇప్పటికే రహదారి వెడల్పు తక్కువగా ఉండటంతో బస్సులు సురక్షితంగా ప్రయాణించడం సమస్యగా మారింది. బడి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నడుస్తున్న ఓదెల మోడల్ స్కూల్ సర్వీసును కూడా డ్రైవర్లు తీవ్ర రిస్కులో నడపాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు వందలాది మంది ప్రయాణికులు ఈ మార్గంలో బస్సుపై ఆధారపడుతున్నారు. అయితే విగ్రహం మరియు గద్దె నిర్మాణం కారణంగా రాకపోకలు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. ఇలా కొనసాగితే ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుని బస్సు రాకపోకలకు అడ్డంకులు తొలగించి, రహదారి విస్తరణకు చర్యలు చేపట్టాలని డ్రైవర్లు, ప్రయాణికులు, గ్రామ ప్రజలు కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు సమర్థవంతంగా స్పందించి సమస్య పరిష్కారం చేస్తే ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.



# చదువురాని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ లక్ష్యం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనె లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ అండ్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమలులోకి తెచ్చిందని తెలిపారు దేశంలో ఉన్న ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నారు.ఈ పథకాన్ని విద్యాశాఖ,సెర్ప్ ఉమ్మడి భాగస్వామ్యంతో ఈ పథకాన్ని కొనసాగించడం జరుగును. సామాజిక సాధికారతలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువురాని వారందరిని చదవడం, రాయడం నేర్పించడమే ఉల్లాస్ యొక్క ప్రధాన లక్ష్యం.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది.అందులో భాగంగాలి విలేజ్ రిసోర్స్ పర్సన్స్ గా తుప్పలి ఆనంద్ కుమార్, దేవుల,పర్వతపురం ఆంజనేయులు వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది.స్వచ్ఛందంగా వాలంటీర్స్ గా ముందుకు వచ్చినవారు సంతోష, నరసమ్మ,లక్ష్మి,విజయలక్ష్మి,లక్ష్మి, అనురాధ,లలిత,పద్మమ్మ,ప్రమీల,అనురాధ,తిరుపతమ్మ,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

రజక సంఘం మండల అధ్యక్షులు రాములు.కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం అంగడిబజార్ చాలి గేరిలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని స్థానిక రజక సంఘం మండల అధ్యక్షులు రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ ఆదేశాల అనుసారంగా ఘనంగా నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం రజాకార్ల పై పోరాటం చేసిన గొప్ప నారిమని ఐలమ్మ అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత,సబ్బండ జాతి వర్గాల ఆత్మగౌరవ ప్రతీక,బహుజన ముద్దు బిడ్డ,చాకలి చిట్యాల ఐలమ్మ, 40వ వర్ధంతి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గ్రామ అధ్యక్షులు లక్ష్మయ్య,ఉపాధ్యక్షులు కృష్ణయ్య,ప్రధాన కార్యదర్శి వెంకటయ్య,కార్యదర్శులు గోపి,శ్రీనివాస్, భీమయ్య,రాజు,గోపి,రాములు, మహేపాల్,హనుమంతు, ఆంజనేయులు,బాలరాజు, మహిపాల్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# రాజి మార్గమే రాజమార్గం

గతంలో ఉన్న పెండింగ్ కేసులను పరిష్కరించుకునే మార్గాన్ని కక్ష బాధితులు సద్వినియోగం చేసుకోవాలి. కుల్కచర్ల ఎస్సై.రమేష్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎస్సై.రమేష్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విధంగా అన్నారు.వికారాబాద్ జిల్లా డీఎస్పీ అదేశాల అనుసారంగా గతంలో ఉన్న పెండింగ్ కేసులను జిల్లా కోర్టు న్యాయ శాఖ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నదని తెలిపారు.రాజీమార్గంలో పెండింగ్ కేసులను పరిష్కరించుకోవడానికి ఈనెల 13వ తేదీన మంచి అవకాశంగా ఉన్నదని తెలిపారు.ఇరు వర్గాల వారు రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకుంటే అన్ని విధాల న్యాయం జరుగుతుందని అన్నారు.రాజి మార్గమే రాజ మార్గమని కక్ష దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరిష్కరించుకోవాలని సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఎల్లాయగూడెం గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా బాషాబోయిన రమేష్

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 10 సెప్టెంబర్ 2025. ముఖ్య అతిధిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ చెన్నారావుపేట మండలం ఎల్లయగూడెం గ్రామం లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు ...ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఎల్లాయగూడెం గ్రామ అధ్యక్షులుగాలి భాష బోయిన రమేష్ గౌరవ అధ్యక్షులుగా జినుకల కనకమల్లు వర్కింగ్ ప్రెసిడెంట్లు గా మంగిడి సాంబయ్య , కర్రె కుమార స్వామి ఉపాధ్యక్షులుగా మంచాల సారయ్య, పానుగంటి ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా ఎదరబోయిన భద్రయ్య కార్యదర్శిగా బొమ్మెర కుమారస్వామి సహాయ కార్యదర్శిగా టేకుల బాబు కోశాధికారిగా అర్కాల సారయ్య యూత్ ప్రెసిడెంట్ గా సౌరపు సాంబరాజు యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రే కరుణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు మా పై నమ్మకంతో అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాస్కర్ మాజీ ఎంపిటిసి రమ బాయి మైబుసింగ్ రాథోడ్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్ మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్16 చింతల గ్రామ అధ్యక్షుడు బాణోత్ రమేష్ నాయక్ బాషబోయిన భిక్షపతి చిప్ప ఈశ్వర్ పానుగంటి యాకయ్య గంధం బుచ్చిరాములు వీరన్న చక్ర పాణి బొందయ్య లక్ష్మి నర్సు మహేందర్ జనార్దన్ వెంకటేశ్వర్లు రాజ్ కుమార్ నర్సయ్య లచ్చులు రవి వంశీ యాదగిరి ఐలుమల్లు అశోక్ మాజీ వార్డ్ మెంబర్ మంచోజు వెంకన్న చిప్ప యాదగిరి చిప్ప వెంకన్న వెంకన్న కాలేపాక ఎల్లస్వామి చిప్ప విష్ణు దాసరి రాజు రూపిక సుమన్ తదితరులు పాల్గొన్నారు.










## శ్రీ మహేశ్వర రైతు డిపో వారి ఆధ్వర్యంలో రైతు సోదరులకు అవగాహన సదస్సు

మంగపేట // ప్రజా గొంతుక //మండల రైతు సోదరులకు నమస్కారం తేదీ 11/9/2025 గురువారం ఉదయం అనగా 7: 00 గంటలకు మంగ పేట మండల%శీ% లోని రైతు సోదరులకు ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ వారి ఆధ్వర్యం లో మిర్చి, పత్తి, వరి మరియు మొక్కజొన్న పంటలో వచ్చు కత్తెర పురుగు, పత్తిలో గులాబీ రంగు పురుగు వరిలో వచ్చు అన్ని రకాల కలుపు మొక్కల, ఆకుచుట్ట మొగుపురుగు ల మరియు తెగుళ్లు చీడ పీడలు మరియు సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన సదస్సు శ్రీ మహేశ్వర రైతు డిపో బోరునర్సాపురం వారి ఆధ్వర్యంలో ట్రాక్టర్ బ్రాండ్ కంపెనీ వారిచే రైతులకు వివరించడం జరుగుతుంది.కావున రైతు సోదరులందరూ ఇట్టి అవగాహన సదస్సుకు వచ్చి మీటింగ్ లో కంపెనీ వారు చెప్పే సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని కోరుచున్నాము మీటింగ్ స్థలం : శ్రీ మహేశ్వర రైతు డిపో బోరునర్సాపురం



## ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో రజక సంఘ అధ్యక్షుడు కలకోట సత్యం.

సెప్టెంబర్10 ప్రజా గొంతుక (గాజుల ప్రభాకర్) తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత,నిజాం రజాకార్ల అరాచకాలకు,నిరంకుశత్వానికి,బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ ..చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికిపూల మాల వేసి నివాళిఅర్పించారు. ఈ సంధర్బంగా రజక సంఘం అధ్యక్షుడు..కలకోట సత్యం. మాట్లాడుతూతెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు.బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసంపోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.ఆమె స్ఫూర్తితో మనమంతాముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు-గొల్లపెల్లి మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాపల్లి గంగన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్ట లక్ష్మణ్ రావు జారిపోతుల కొమురయ్య రజక సంఘం అధ్యక్షుడు కాలకోట సత్యం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నేరెళ్ల మహేష్ కట్కూరి రామయ్య శాతల్ల వెంకటేష్ తాడురి సంజీవ్ కట్కూరి మహేష్ నలువాల రమేష్ మనోజ్ తిరుపతి మండలం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి వలిగొండ సెప్టెంబర్ 10 ప్రజా గొంతుకప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు చిట్టేడి జనార్దన్ రెడ్డి అన్నారు.బుధవారం ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలైన గ్యాస్ పై సబ్సిడీ, ఉచిత కరెంటు, ఉచిత బస్సు లాంటివే కాకుండా అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నట్లు ఆయన అన్నారు.గత పది సంవత్సరాల నుండి పేద ప్రజలకు రేషన్ కార్డు అందక ఇబ్బందులు పడ్డారని,కనీసం ఉండడానికి ఇల్లు లేకుండా ఉన్న పేదవారిని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు పడుతున్న ఇబ్బందులను చూసి వెంటనే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం పట్ల ప్రజలు అభినందిస్తున్నారని ఆయన అన్నారు రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అన్నారు. కావున ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు



# తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు

సంగిశెట్టి క్రిస్టఫర్‌టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాల తోటి త్యాగాలతోటి జైలు నిర్బంధాలను లెక్కచేయకుండా రబ్బర్ బుల్లెట్లను లెక్కచేయకుండా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను నేటి వరకు గుర్తించకపోవడం దారుణమని ఆయన అన్నారు జార?ంద్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని హామీ లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలముతో పాటు 30 వేల రూపాయల పెన్షన్ ఇంటి స్థలాలు హెల్త్ కార్డు ఇచ్చి వెంటనే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..



బచ్చన్నపేట, సెప్టెంబర్10 (ప్రజా గొంతుక)తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో తిరుగుబాటు ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడాల ప్రభాకర్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ రైతాంగ హక్కుల కోసం, జమీందారీ వ్యతిరేక పోరాటంలో చూపిన ధైర్యసాహసాలు మహిళలకు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం రజాకార్ల ఉద్యమం, భూస్వామ్య పెత్తందారుల విధానాలకు విరోచితంగా పోరాటాలు చేసిన ఘనత చాకలి ఐలమ్మదని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనల ఎగిసిపడేలా చేసిన చాకలి ఐలమ్మకు తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడాల లక్ష్మణ్, మామిడాల చెన్నయ్య, మామిడాల ఎల్లయ్య, పాండ్యాల బిక్షపతి, మామిడాల నరసింహులు, మామిడాల యాకయ్య, మామిడాల దుర్గాప్రసాద్, మామిడాల భాస్కర్, సిపిఎం పార్టీ నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఇమ్మడి బుచ్చి రెడ్డి, బైరగొని బాలరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదుగుదలను ఓర్వలేకనే అర్థం లేని ఆరోపణలు

### చిల్లర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదు

### కాంగ్రెస్ మండల నాయకుడు మసికే కుమారస్వామి



ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 10 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ప్రజా ప్రతినిధుల ముసుగులో ఉండి మైలారం చెరువులో మట్టిని దొంగతనం చేసిన ఒక బీఆర్ఎస్ నాయకుడు, నాణ్యత లేని డ్రైనేజీ పనులు చేసి ప్రజల సొమ్ము దోచుకున్న మరొక నాయకుడు తమపై బురదజల్లడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ మండల నాయకుడు మసికే కుమారస్వామి అన్నారు. బుధవారం ఆయన చెరువు కట్టను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని, తాటాకు చప్పుళ్లకు బయపడేవాళ్ళు లేరని అన్నారు . చిల్లర రాజకీయాలు మానుకోకపోతే రెట్టింపుగా తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. విలువలతో కూడిన రాజకీయం చేయాలని హితవు పలికారు.చలివాగు పరివాహక ప్రాంతంలో దళితుల భూములను అక్రమంగా కాజేసి, దున్నుకుంటున్న హీన చరిత్ర మీదని మండిపడ్డారు. మైలారం దళిత బీఆర్ఎస్ నాయకులు వారి చేతిలో కీలుబొమ్మలుగా మారొద్దని మీకు చిత్తశుద్ధి ఉంటే గ్రామంలో ఏ పార్టీ నాయకులు దళిత భూములు ఆక్రమించిన వాటిని వెనక్కి తీసి దళితులకు పంచిపెట్టడానికి మేము సిద్ధం మీరు కూడా సిద్ధమా అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పథకాల కోసం వసూళ్లకు పాల్పడిన నీచపు నాయకులు మీరా మాకు చెప్పేది.అని ధ్వజమెత్తారు చెరువు కట్ట పనులు ఏ నక్ష ప్రకారం పనులు చేసిన తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులుగా ప్రజా సమస్యలపై గొంతెత్తితే స్వాగతిస్తామని, చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తరిమికొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిపల్లి సాంబయ్య ఏనుగుల అశోక్ అరికెళ్ల సుధాకర్ మోత వెంకటేశ్వర్లు జక్కుల సంపత్ పల్లెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం11 సెప్టెంబర్ 2025

# ఓదెల దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్,ఆలయ టికెట్లు ఇక ఆన్లైన్లో...





ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అభివృద్ధి కోసం తీసుకునే చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ తో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకి,కలెక్టర్ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ఎమ్మెల్యే, కలెక్టర్ లకు అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,, నెలరోజుల్లోగా ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. ఆలయం పరిసరాలలో 500 మీటర్ల లోపు భూములలో నిర్మాణాలు గానీ, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గాని చేయరాదన్నారు. ఆలయ భవిష్యత్తు అవసరాల కోసం అందరు సహకరించాలని కోరారు. జిల్లాలోని ఈ అతిపెద్ద ఆలయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని, ఆలయ ప్రిన్సెస్ లో రోడ్డుపై సెంట్రల్ లైటింగ్ డివైడర్ లను నిర్మిస్తామన్నారు. ఓదెల ఆలయానికి సంబంధించి అన్ని రకాల టికెట్లను ఇక ఆన్లైన్లో విక్రయించాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఒగ్గు పూజారుల కోసం ఆలయ టికెట్లపై ఆదాయాన్ని 25 శాతం నుండి 35 శాతానికి పెంచి అందించనున్నట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధికి పూర్తి పారదర్శకతతో పని చేయాలని ఆయన పాలకమండలికి సూచించారు. ఆలయ అభివృద్ధికి పూర్తి వ్యవస్థీకృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తాను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయనున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుమన్ రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, ఈవో,ఆలయ కమిటీ డైరెక్టర్లు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ ఉల్లంఘన జిల్లా అధ్యక్షుడిపై మండల నాయకుల ఆక్షేపణలు...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామ శ్రీ లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు సమాచారం ఇవ్వకుండా, పార్టీ ప్రోటోకాల్ పాటించకుండా జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ (ఎక్స్ ఎంపీటీసీ ) సమావేశానికి హాజరై మర్యాదపూర్వకంగా వివరాలు అడగగా, జిల్లా అధ్యక్షుడు దురుసుగా ప్రవర్తించి బూతులు తిడుతూ, మొబైల్ ఫోన్ లాక్కొని దాడి చేయడం జరిగింది. మండల అధ్యక్షుడు దళిత సమాజానికి చెందిన వాడినందువల్లే తనను పక్కన పెట్టారని, కార్యకర్తలను గౌరవించట్లేదని మండల కమిటీ సభ్యులు ఆక్షేపించారు. పైగా, తాజాగా పార్టీలో చేరిన జూలపల్లి మండలానికి చెందిన నల్ల మనోహర్ రెడ్డిని ఓదెల మండల జడ్పీటీసీ అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా స్థానిక కార్యకర్తలను విభజిస్తున్నారు. రాష్ట్ర పార్టీ నిర్ణయాన్ని పట్టించుకోకుండా, జిల్లా కోర్ కమిటీ చర్చలు లేకుండా స్వేచ్ఛగా ప్రకటనలు చేస్తూ, పార్టీ కార్యకలాపాలను దెబ్బతీస్తున్నారు. ఇటువంటి ఒంటెద్దు నడవడికలపై రాష్ట్రం, కేంద్ర పార్టీ దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని ఓదెల మండల కమిటీ నాయకులు, బూత్ అధ్యక్షులు పత్రికాసమావేశం ద్వారా కోరారు.



## గోదావరి విందు రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

శేరిలింగంపల్లి ప్రతినిధి, 10 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన గోదావరి విందు రెస్టారెంట్ ను బుధవారం సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

## నేడు మెదక్ ఎంపీ రఘునందన్ రాక

ప్రజాగొంతుక( పాపన్నపేట సెప్టెంబర్ 10)గురువారం పాపన్నపేట మండలానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు రానున్నారని భాజపా మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారీ తెలిపారు. కొత్తపల్లి లోని ఓ ఫంక్షన్ హాల్ లో సేవా పక్షం పక్వాడ కార్యశాల కార్యక్రమంలో పాల్గొంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంట వివరాలు తెలియజేస్తామని ఆయన తెలిపారు. పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు బికొండ.రాములు,బైండ్ల సత్యనారాయణ ఉన్నారు.

## బ్రాండ్ ఫ్యాక్టరీ బట్టల షో రూమ్ ను ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్



శేరిలింగంపల్లి ప్రతినిధి 10 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాండ్ ఫ్యాక్టరీ ని బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చాకలి ఐలమ్మ కు కార్పొరేటర్ రాగం ఘనంగా నివాళులు



శేరిలింగంపల్లి ప్రతినిధి, 10 (ప్రజాగొంతుక) : చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.బుధవారం చాకలి ఐలమ్మ గారి 40వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. చిట్యాల చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, రాములు, పర్శ రాములు, ప్రతాప్, భీమేష్, హనుమంతు, తెలంగాణ ఈశ్వర రజక సంక్షేమ సంఘం (చందానగర్ శివాజీ నగర్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు....

### చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు అరెళ్ల భాస్కర్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా , బచ్చన్నపేట మండల కేంద్రం లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్వర్యంలో 10-9-2025 బుధవారం రోజున చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రజక రిజర్వేషన సమితి మండల అధ్యక్షులు అరెళ్ల భాస్కర్ ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ నిజాం పాలనకు వ్యతిరేకంగా,దున్నే వారిదే భూమి అని పోరాడిన గొప్ప వనిత అని, విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బచ్చన్నపేట రజక సంఘ%శీ% అధ్యక్షులు దేవరకొండ వెంకటేష్, పోచంపల్లి సిద్దులు, రజక సంఘ నాయకులు వెంకటేష్, బాలరాము,శ్రీను మధు, నాగరాజు, క్రాంతి, సిద్దులు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




శేరిలింగంపల్లి ప్రతినిధి, 10 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ చౌరస్తా లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రముఖ సినీతార మృణాల్ ఠాకూర్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత వెంకటరమణ, నాయకులు మాధవరం జగదీశ్వర్ రావు, మాధవరం రామారావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.